జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం






రంగారెడ్డి | బుధవారం 16 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 76 | పేజీలు : 8 | వెల : 1/-

RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com




## ఎలికట్టలో 'వంద కోట్ల'

# భూ బాగోతం!

- నిషేధిత జాబితాలో ఉన్నా దర్జాగా లేఅవుట్లు.. ప్లాట్ల విక్రయాలు
- అసెంబ్లీ సాక్షిగా గుట్టు విప్పిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- గత ప్రభుత్వ హయాంలో హెచ్ఎండీఏ అనుమతులపై విస్మయం
- బినామీల పేర్లతో 25 ఎకరాలు మింగేసిన రియల్ మాఫియా
- అసలు మేము ఆ భూమిని 'భూదాన్' చేయలేదంటున్న అసలు వారసులు
- షాద్‌నగర్ నియోజకవర్గంలో సంచలనంగా మారిన భూ కుంభకోణం

# నాగోల్‌లో రౌడీషీటర్ దారుణహత్య..






- అంతా చూస్తుండగానే స్నేహితుడి గ్యాంగ్ అరాచకం
- వెంటాడి వేటకొడవళ్ళు, రాడ్లతో దాడి

## పేదల సంక్షేమమే

# ప్రభుత్వ లక్ష్యం

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా..
- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. మంగళవారం పికెట్‌లో కార్ఖానా, పికెట్, మారేడ్‌పల్లి ప్రాంతాల్లోని 9 రేషన్ షాపుల పరిధిలో 9,156 కుటుంబాల లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

**సంక్షేమ పథకాలకు కీలక పత్రం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు అర్హత కల్పించే ముఖ్యమైన పత్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ఉచిత సన్నబియ్యం, ఆరోగ్యశ్రీ తదితర సంక్షేమ ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.. అర్హులందరికీ పథకాలు అందేలా కృషి కంటోన్మెంట్ నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ ఇచ్చారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా అధికారులతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్స్ అధికారులు ఏఎస్ఓ కృష్ణవేణి, ఇన్‌స్పెక్టర్ కిరణ్మయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



- సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వ తేదీ వరకు సేవ సంకల్ప్ అభియాన్ కార్యక్రమం
- ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని
- చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్
- శంషాబాద్ లోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో సేవ సంకల్ప్ అభియాన్ కార్యశాల కార్యక్రమం
- పాల్గొన్న చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్

# శంషాబాద్ లో అదుపుతప్పి డివైడర్ను, విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన కంటైనర్

దాన్ని తప్పించబోయి బీభత్సం సృష్టించిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

రోడ్డు పక్కనే ఉన్న 2 కార్లు,2 బైకులను ఢీ, హోటల్,పాన్ షాపులోకి దూసుకెళ్లిన బస్సు

ఒకరు మృతి, మరో 10 మందికి గాయాలు

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఆర్జీఐఏ పోలీసులు





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** కంటైనర్ డివైడర్ను, విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో తప్పించబోయి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బీభత్సం సృష్టించి రోడ్డు పక్కనే ఉన్న 2 కార్లను,2 బైకులను ఢీకొని,హోటల్, పాన్ షాపులోకి దూసుకెళ్లి, ఒకరు మృతి, పదిమందికి గాయాలైన ఘటన ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎయిర్పోర్ట్ వెళ్లే ప్రధాన రహదారి వద్ద చోటుచేసుకుంది. ఆర్జీఐఏ సిఐ సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ కు చెందిన మహమ్మద్ తన ఎర్టిగా (టీఎస్ 10 ఈఈ 1368) కారులో శంషాబాద్ విమానాశ్రయానికి వస్తూ శంషాబాద్ లోని ఏర్పాటుకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న స్టీల్ స్టాల్ దగ్గర ఆగి టిఫిన్ చేయడానికి ఆయన కుమారుడు మహమ్మద్ అజిరుద్దీన్ (29) కారు దిగి పక్కనే నిలబడడంతో అదే సమయంలో బాచుపల్లి వైపు నుండి సెవెన్ హిల్స్ ప్రైవేట్ ట్రావెల్స్ (ఏఆర్ 01 ౖ 4867) బస్సు తన కుమారుని, అక్కడే పార్కు చేసి ఉన్న మరో నాలుగు వాహనాలు కార్లు ఏపీ 13 వి 7142, టీఎస్ 13 ఈజెడ్ 5228, బైకులు టీఎస్ 07 జెఈ 3493, ఏపీ 07 డిఖ 9781 లతో పాటు హోటల్,పాన్ షాపు ఢీకొట్టింది, దీంతో తీవ్ర గాయాలపాలైన మహమ్మద్ అజీ దుద్దిన్ ను ఆసుపత్రి తరలించడంతో చికిత్స పొందు మృతి చెందినట్లు తెలిపారు. అక్కడే ఉన్న పదిమందికి గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేసి విచారణ చేస్తుండగా విచారణలో బెంగళూరు వైపు నుండి ఐరన్ లోడుతో వస్తున్న కంటైనర్ (=జీ 14 టీ 3893) లారీ డివైడర్ పై ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడం వల్ల ఆ స్థలం హిల్స్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు పై పడి ఆ తర్వాత ఈ ప్రమాదం జరిగిందని తేలింది అన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతి చెందిన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి తరలించడం జరిగిందని తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి

సామాజికవేత్త కందకట్ల సిద్ది రెడ్డి

శంషాబాద్ లోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన సామాజిక వేత్త కందకట్ల సిద్దురెడ్డి



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని సామాజికవేత్త కందకట్ల సిద్ది రెడ్డి పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శంషాబాద్ కు చెందిన సామాజిక వెత్త కందకట్ల సిద్దురెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారెడ్డి తో కలిసి సోమవారం పాఠశాలలో ఉన్న ఇబ్బందులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని, విద్యార్థులకు సంబంధించిన సమస్యలపై కూడా విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల భవనం, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్దురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాలకు అవసరమైన అన్ని మౌలిక వసతులను త్వరలోనే తన సొంత ఖర్చులతో కల్పిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.సిద్దిరెడ్డి ఇచ్చిన హామీ పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, హర్షం వ్యక్తం చేశారు. గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన సిద్దిరెడ్డి సేవలను పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు ప్రశాంత్ రెడ్డి, అక్రమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుతాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం డిజిటల్ (స్మార్ట్) రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విచ్చేసి, లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సుమారు 1,23,000 (లక్షా ఇరవై మూడు వేల) పాత రేషన్ కార్డులను ప్రభుత్వం అత్యాధునిక డిజిటల్ (స్మార్ట్) కార్డులుగా మార్చి లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, రేషన్ కార్డులు లేని అర్హులైన పేదల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. దీని ద్వారా నియోజకవర్గంలో కొత్తగా నమోదైన సుమారు 60 వేల మందికి రేషన్ కార్డు కార్డులో నమోదుకు అవకాశం వచ్చిందని అన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్ సరుకులు మరింత పారదర్శకంగా అందాలనే ఉద్దేశ్యంతో ఈ స్మార్ట్ కార్డుల జారీ చేపట్టినట్లు తెలిపారు. కొత్తగా 60 వేల మందికి రేషన్ కార్డులో మెంబర్స్ గా రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ తహసిల్దార్ రాములు, పౌరసరఫరాల శాఖ అధికారి పుల్లయ్య, గండిపేట్ శంషాబాద్ రెవెన్యూ అధికారులు,నాయకులు టి ప్రేమ్ గౌడ్ ఇంద్రపాల్ రెడ్డి సరికొండ వెంకటేష్, బొల్లా వెంకటేష్, భాషా, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, సోమ శ్రీనివాస్, రాయుడు, కిషోర్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరు వాడ లంబోదరుని సేవలో మునిగిపోయారు.!

విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరుడు బొజ్జ గణపతి

ఇబ్రహీంపట్నంలో వినాయక చవితి సంబరాలు


లంబోదరుడికి భక్తుల ప్రత్యేక పూజలు

భక్తులతో కిటికీటలాడిన వినాయక మండపాలు

గణనాధుని సేవలో యువత...

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి:** విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు బొజ్జ గణపయ్య అని, భక్తులు ఆయనను కీర్తిస్తూ కొలుస్తారు. వినాయక చవితి సందర్భంగా యువత సంబరాలతో మండపాల వద్ద సందడి నెలకొంది. అంగరంగ వైభవంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మండలాల్లోని గ్రామ గ్రామాన, గల్లి గల్లిన గణనాధుని ప్రతిమను ప్రతిష్టించి, నిష్ట నియమాలతో భక్తులు వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా యువత వినాయక చవితి వచ్చిందంటే వారం పది రోజుల ముందు నుంచే హడావుడి చేస్తూ, మండపాలను మా ప్రత్యేకంగా అలంకరించి అందులో వినాయకుని ప్రతిష్టించిన నాటి నుంచి నిమజ్జనం వరకు ప్రతిరోజు ప్రత్యేకంగా అలంకరణలతో పూజలు చేస్తే ఆయన సేవలో మునిగిపోతారు. ఇబ్రహీంపట్నంలోని మండపాల వద్దకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, సమస్తలోకం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఎల్లప్పుడూ వర్ధిల్లాలని కోరారు. భక్తులకు లంబోదరుని ముద్దులొలికే రూపం...

గణనాథుని గంభీరమైన, శాంతస్వరూపమైన నడక గుర్తుకువస్తాయి. వినాయక చవితి పండుగ సందర్భంగా భాగవతులు, కవులు వినాయకుని వైభవాన్ని, ఆయన నడక తీరును కీర్తిస్తూ, భజనలు చేస్తూ అనేక పాటలు పాడుతుంటారు. గణనాథుని రూపం, ఆయన తీరులోని అంతరార్థాలు: గజముఖం.. ఇది గంభీరత్వానికి, వివేకానికి ప్రతీక. లంబోదరం.. సృష్టిలోని సమస్తాన్ని తనలో ఇముడ్చుకున్న విశ్వరూపానికి సంకేతం. మూషికం వాహనం.. అంతటి భారీ కాయుడైన గణనాథుడు చిన్న ఎలుకను వాహనంగా చేసుకోవడం ఆయనకున్న నిరాడంబరతను, అహంకారం లేని తీరును చూపుతుంది. శాంత స్వభావం.. విఘ్నాలను తొలగించే అధిపతి అయినప్పటికీ, ఆయన తీరు ఎల్లప్పుడూ ప్రశాంతంగా, భక్తులను అనుగ్రహించేలా ఉంటుంది. గణనాధుని కొలిచే ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలుగుతాయని ఒక నమ్మకంతో భక్తులు స్వామివారికి ప్రత్యేకంగా సేవలందిస్తూ ఉంటారు.



# గణనాధుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్దేవుపల్లి బంగారు మైసమ్మ దేవాలయంలో వినాయక చవితి తొలి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** గణనాధుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి పరిధిలోని గణేష్ నగర్లో వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. బంగారు మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో కొలువుదీరిన విఘ్నేశ్వరుడికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విచ్చేసి ఘనంగా మొదటి పూజను నిర్వహించారు. పండుగ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గణనాథుడికి తొలి పూజలు ఆచరించి, ప్రత్యేక హారతి సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల విఘ్నాలన్నీ తొలగిపోయి, అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఉమ్మడి చిలుకానగర్ డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ను కోరిన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్,సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి:** ఉమ్మడి చిలికానగర్ డివిజన్ బీరప్ప గడ్డ చిలకానగర్ డివిజన్లకు నిధులు కేటాయించాల్సిందిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ను వారి కార్యాలయంలో కోరడం జరిగింది. బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కు పలు కాలనీలో బస్తిల లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాల్సిందిగా కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది,సాయిరాం నగర్ కాలనీలోని పలు సిసి రోడ్లు, ఇందిరా నగర్ కాలనీలోని సిసి రోడ్డు,ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రధాన రహదారి అయిన సిసి రోడ్డు, బ్యాంక్ కాలనీ శివాలయం నుండి సాయిరాం నగర్ కాలనీ వైపు ఉన్న సిసి రోడ్డు చిల్కానగర్ బొడ్రాయి ఎదురుగా ఉన్న వీధుల్లో సీసీ రోడ్లు,కుమ్మరి కుంట లోనీ రోడ్ నెంబర్ 3 లోనీ సీసీ రోడ్డు అదేవిధంగా సాంక్షన్లు అయిన టెండర్లు పెట్టకుండా కాలయాపన జరుగుతున్నదని వాటికి వెంటనే టెండర్లు పెట్టి సీసీ రోడ్డు పనులను త్వరత గతిన ప్రారంభించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది. సానుకూలం గా స్పందించిన జోనల్ కమిషనర్ రాధిక గుప్త వెంటనే ఎస్సీ రమేష్ బాబు కు సాంక్షన్ అయిన పనులకు వెంటనే టెండర్లు పిలవాలని, బాక్స్ డ్రైన్ నిర్మాణం పూర్తి అయిన సీసీ రోడ్లకు వెంటనే నూతన ప్రతిపాదనలు తయారు చేసి శాంక్షన్ ఇవ్వాల్సిందిగా కోరుతూ నూతన సీసీ రోడ్ల టెండర్ ప్రక్రియను త్వరత గతిన పూర్తి చేసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించడం జరిగింది.

# అంబేద్కర్ యూత్ కు అండగా కాంగ్రెస్ నేత కాగుల కుమార్ యాదవ్



**తలకొండపల్లి,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ గుడి వద్ద అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి విగ్రహానికి చుక్కాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ సర్పంచ్ కాగుల కుమార్ యాదవ్ తన వంతు సహాయంగా మంగళవారం రూ.6000 నగదును విరాళంగా అందజేశారు.గ్రామంలో యువత చేస్తున్న మంచి కార్యక్రమాలకు తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని,భక్తి కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని ఈ సందర్భంగా కాగుల కుమార్ పేర్కొన్నారు. విగ్నేశ్వరుని ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.అంబేద్కర్ యూత్ సభ్యులు కాగుల కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కొప్పు శ్రీశైలం,కొప్పు నవీన్,కొప్పు ప్రసాద్,సిద్దార్థ,కొప్పు గణేష్,కాలూరి శివ,కాలూరి వంశీ,కొప్పు శివ,కొప్పు రాఘవేందర్,కాకునూరి ధోని,రాకేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# బావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
శంషాబాద్‌లో ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవం
ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని పురస్కారాలు అందజేత





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** బావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలో విద్యార్థుల అభివృద్ధికి విశేష సేవలందించిన గురువులను సత్కరించేందుకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు - 2026 ప్రదానోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. మంగళవారం శంషాబాద్ లోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విచ్చేశారు. మండల విద్యాధికారి మరియు మండల వనరుల కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలో, విద్యారంగంలో అత్యుత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శాలువాలతో సత్కరించి, వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భావి భారత పౌరులను, రేపటి సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. వారి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఉత్తమ పురస్కారాలు అందుకున్న గురువులందరికీ ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సుస్మారెడ్డి, మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, శంషాబాద్ ఎంపీడీవో మున్ని, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిభట్లలో ప్రైవేట్ బస్సు దగ్ధం.!

షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చు?
పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామన్న పోలీసులు
మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ప్రైవేట్ బస్సు దగ్ధమైంది.! మంటలను ఫైర్ సిబ్బంది అదుపు చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని నయరా పెట్రోల్ బంక్ సమీపంలో శ్రీనివాస ట్రావెల్స్‌కు చెందిన బస్సులో ఏసీ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని తెలిపారు. దీంతో మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటన సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. సమాచారం అందుకున్న ఆదిభట్ల పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, బస్సులో మంటలు చెలరేగడానికి గల కారణాలను దర్యాప్తు చేపట్టిన అనంతరం వెల్లడిస్తామని తెలిపారు.

# కఠోర శ్రమతోనే విజయాలు సాధ్యం: డాక్టర్ కె శివకుమార్




**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఎంపీ పటేల్ గూడ, పరిధిలో గల విశ్వేశ్వరయ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం రోజున ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె శివకుమార్ సైంటిఫిక్ ఆఫీసర్ (డిపార్ట్మెంట్ ఆఫ్ ఆటోమిక్ ఎనర్జి భారత ప్రభుత్వం) హాజరై మాట్లాడుతూ... కఠోర శ్రమతోనే విజయాలు సాధ్యమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ దేవానంద్ (పిహెచ్ డ ఎమ్ఈ, టిజి) మాట్లాడుతూ... ప్రతిభను మరింతగా నిరూపించుకుని సమాజానికి దేశానికి సేవ చేయాలని సూచించారు. సెక్రటరీ కె లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ... మోక్షం గుండం విశ్వేశ్వరయ్యని స్పూర్తిగా తీసుకొని కష్టపడే తత్వం ఉంటే విజయానికి చేరువవుతారని, ఆ మహానుభావుడు పేరుతోనే మన కళాశాలను నడుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ బి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి రమేష్, హెచ్ ఓడీలు, ప్రొఫెసర్స్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారంలో భక్తిశ్రద్ధలతో వినాయకునికి పూజలు



**తలకొండపల్లి,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామ పంచాయతీలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి పూజలు చేశారు.వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి.గణనాథుడి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని భక్తులు ప్రార్థించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ రత్లావత్ రజిత రాజు నాయక్,మాజీ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి,ఉప సర్పంచ్ నర్సింహ,మాజీ ఉప సర్పంచ్ రామాంజనేయులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు యువతలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బుచ్చిరెడ్డి,మాజీ వార్డు సభ్యుడు నర్సింహ యాదవ్,కమిటీ సభ్యులు యాదగిరి,మాధవ చారి,శ్రీశైలం, అశోక్,రామకృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి, ప్రవీణ్,మల్లేష్,శ్రీకాంత్, రమేష్, శివ చారి,కిరణ్ చారి, రాజేష్,గ్రామ యువకులు,పెద్దలు,మహిళలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శంషాబాద్ లో రోడ్డు ప్రమాదం

భార్యాభర్తలు,కూతురు వెలుతున్న బైకును ఢీకొన్న డిసిఎం వాహనం
మహిళ మృతి, కూతురుకు గాయాలు
హైదరాబాద్ వెళుతున్న మంత్రి వాకిటి శ్రీహరి కాన్వాయ్ ఆపి ప్రమాద స్థలాన్ని పరిశీలన
కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఆర్జీఐఏ పోలీసులు





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** తమ కూతురుతో భార్యాభర్తలు బైక్ పై వెళుతుండగా వెనకాల నుంచి డీసీఎం అతి బలంగా ఢీకొని భార్య అక్కడికక్కడే మృతి కూతురికి తీవ్ర గాయాలైన ఘటన శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.
వివరాల్లోకి వెళితే నాగర్ కర్నూల్ జిల్లా ఉర్ణకొండ గ్రామానికి చెందిన శ్యాంసుందర్ తన భార్య సోని (36) తన కూతురు షాన్వీ (11) తన బైక్ (౦+ 31 ూా 4095) ఆరాంఘర్ వైపు నుండి షాద్నగర్ వైపు వెళుతుండగా శంషాబాద్ సిద్ధాంతి వద్దకు రాగానే వెనకాల నుంచి అతివేగంగా వచ్చిన డిసిఎం ( ఖూా 36 జ 1249) వాహనం ముందు వెళుతున్న బైకులు అతివేగంగా ఢీకొట్టడంతో బైకుపై ఉన్న సోనీ (36) కూతురు శాన్వి కింద పడటంతో వెనకాల నుంచే వచ్చిన డీసీఎం మహిళపై నుండి వెళ్లడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది, కూతురికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. రాష్ట్రమంత్రి వాకిటి శ్రీహరి మక్తల్ నుండి హైదరాబాద్ వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరగడంతో కాన్వాయ్ ఆపి ప్రమాద స్థలానికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకుని పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానిస్తున్నారు తరలించి కేసు నమోదు చేస్తున్నారు. స్థానికులు మంత్రి వాకిటి శ్రీహరితో ఇక్కడ నిత్యం ప్రమాదాలు జరిగి ఎంతో మంది మృతి చెందుతున్నారని, ప్రమాదం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించారు. మంత్రి అధికారతో చర్చించి ప్రమాదాలు జరగకుండా చూస్తామని తెలియజేశారన్నారు.

# వైకల్యంపై దృక్పథం మార్చేందుకు 'యాజ్ ఐ యామ్' ఉద్యమం



**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** : దివ్యాంగుల వాస్తవిక, బహుముఖ జీవితాలను సహజంగా చిత్రీకరించి, సమాజ దృక్పథంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో 'యాజ్ ఐ యామ్' జాతీయ ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఉద్యమాన్ని ప్రారంభించినట్లు ది అసోసియేషన్ ఆఫ్ పీపుల్ విత్ డిసెబిలిటీ(ఏపీడీ) ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు, విజువల్ స్టోరీటెల్లర్ల నుంచి అక్టోబర్ 31 వరకు ఎంట్రీలను స్వీకరిస్తారు. విజేతలను డిసెంబర్ 3న ప్రకటిస్తామని తెలిపారు. బెస్ట్ ఎంట్రీ, బెస్ట్ ఎమర్జింగ్ స్టోరీటెల్లర్, బెస్ట్ ఫొటోగ్రాఫర్ విత్ ఎ డిసెబిలిటీ విభాగాల్లో బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. జ్యూరీలో ఆర్. బాల్కీ, సంతోష్ శివన్, జోసీ పాల్, స్నేహ అయ్యప్, మానసి జోషి, ఇషాన్ నాయర్, మోహిత్ అహూజా, లూయిస్ మిరాండా ఉన్నారని తెలిపారు.

# ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ 1,000 ప్లస్ సర్వీస్ టచ్‌పాయింట్లను దాటనుంది




**హైదరాబాద్ (ప్రజాజ్యోతి)** ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ భారతదేశంలో తన విక్రయానంతర అనుభవాన్ని మరింత బలోపేతం చేస్తూ, దేశవ్యాప్తంగా తన సర్వీస్ నెట్‌వర్క్‌ను 1,000 ప్లస్ సర్వీస్ సెంటర్ల వరకు విస్తరించాలని ప్రణాళిక వేసింది. ఈ దీపావళి సందర్భంగా ఢిల్లీలో తన మొదటి ప్రత్యేక ఏఐ ప్లస్ సర్వీస్ సెంటర్‌ను కూడా కంపెనీ ఏర్పాటు చేయనుంది. తన భౌతిక సేవా మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు, బ్రాండ్ ఏఐ ప్లస్ అసిస్టెన్స్ యాప్‌ను కూడా ప్రవేశపెడుతోంది; ఇది పరికర సహాయం, సర్వీస్ బుకింగ్‌లు, టికెట్ ట్రాకింగ్ మరియు సమస్య పరిష్కార సహాయాన్ని ఒకే చోట అందించేందుకు రూపొందించిన ఏకీకృత డిజిటల్ వేదిక.ఈ విస్తరణలో భాగంగా, ఇప్పటికే ఉన్న 800 ప్లస్ సర్వీస్ సెంటర్ల నెట్‌వర్క్‌కు 200 ప్లస్ కొత్త సర్వీస్ సెంటర్లు జోడించబడతాయి; దీని ద్వారా భారతదేశంలో బ్రాండ్ యొక్క విక్రయానంతర సేవా పరిధి మరింత విస్తృతమవుతుంది. భౌతిక మరియు డిజిటల్ విస్తరణ రెండింటి లక్ష్యం, సేవా అభ్యర్థనను నమోదు చేయడం నుండి దాని పరిష్కారాన్ని ట్రాక్ చేయడం వరకు, ఏఐ ప్లస్ వినియోగదారుల కోసం యాజమాన్య అనుభవాన్ని మరింత సులభతరంగా, పారదర్శకంగా మరియు స్థిరంగా మార్చడమే.

# హైదరాబాద్ వీధుల్లో 'మూషక ఆన్ వీల్స్'




**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** : వినాయక చవితి సందర్భంగా మూషక ఆన్ వీల్స్ : బప్పాస్ డెలివరీ పార్ట్నర్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ర్యాపిడోకు చెందిన ఫుడ్ డెలివరీ యాప్ 'ఓన్లీ' సంస్థ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ భారీ మూషక విగ్రహంతో కూడిన బ్రాండెడ్ వ్యాన్ సెప్టెంబర్ 14 నుంచి 25 వరకు హైదరాబాద్‌లోని ప్రధాన గణేష్ పందిళ్లు, కాలనీలు, రద్దీ ప్రాంతాల్లో తిరగనుందని తెలిపారు. బాలాపూర్, ఓల్డ్ సిటీ, నాగోల్, సికింద్రాబాద్, హైటెక్ సిటీ, మాదాపూర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 గంటల వరకు వాహనం సందడి చేయనుందని పేర్కొన్నారు. వినాయకుడి నమ్మకమైన సహచరుడైన మూషకుడిని ఆధునిక డెలివరీ భాగస్వామిగా పరిచయం చేస్తూ పండుగ ఉత్సాహంలో భాగం అమవుతున్నామని తెలిపారు.

# గ్లోబల్ కోడ్‌వర్స్‌లో కేఎల్‌హెచ్ విద్యార్థులకు ప్రథమ బహుమతి



**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** : జాతీయ స్థాయి 24 గంటల మెగా హ్యాకథాన్ 'గ్లోబల్ కోడ్‌వర్స్ 2026'లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ విభాగంలో కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్‌కు చెందిన 'హ్యాక్‌హెర్స్' బృందం ప్రథమ బహుమతి సాధించి రూ.15 వేల నగదు పురస్కారం అందుకున్నట్లు కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఇంజినీర్ కోనేరు లక్ష్మణ్ హవీష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామకృష్ణ తోకలసి అయన మాట్లాడుతూ బీటెక్ సీఎస్ఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు యెడ్ల అక్షయ, తిరునగరి వర్ష రూపొందించిన తెలుగు వాయిస్ సదుపాయంతో కూడిన ఏఐ ఆధారిత పంట ఆరోగ్య, ప్రమాద సూచన వేదిక 'కృషి-నేత్ర'కు ఈ అవార్డు లభించిందని తెలిపారు. వేదిక రైతులకు పంట ప్రమాదాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు సూచిస్తుందని తెలిపారు.

# ఆలయాల అభివృద్ధికి ఉప్పల వెంకటేష్ చేయుత



**తలకొండపల్లి,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పిలుపు మేరకు వెంకటాపూర్ తండా గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా ˇలిశారు.వెంకటాపూర్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రమేష్ నాయక్ ను గెలిపిస్తే తండాలో సేవాలాల్ గుడి,మేరమ్మ యాడి దేవాలయాలను కట్టిస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ఉప్పల వెంకటేష్ ముందుకు వచ్చారు.ఇచ్చిన మాట తప్పని వ్యక్తిగా గ్రామస్తులతో మాట్లాడి,తన నివాసానికి సెంట్రింగ్ మేస్త్రీని పిలిపించి మాట్లాడి ఆలయాల నిర్మాణానికి అడ్వాన్స్ ఇవ్వడం జరిగింది.గుడి నిర్మాణానికి అవసరమైన స్టీలు,సిమెంటు,కంకర,డస్ట్ తదితర సామాగ్రి గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఉప్పల అఖిల్,వెంకటాపూర్ తాండ సర్పంచ్ రమేష్ నాయక్,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,ఉప సర్పంచ్ చందు,వార్డు సభ్యులు నెంబర్ శ్రీశైలం,నాయకులు రవి,ఇమ్రాన్,వెంకటేష్,గిరి మల్లేష్,శ్రీను,హాజా,హనుమ,రామ్ తదితరులు పాల్గొన్నారు.

# 19న లెగో స్టోర్‌ను ప్రారంభించనున్న రానా దగ్గుబాటి



**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** : హైదరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌లో సెప్టెంబర్ 19న ప్రారంభం కానున్న సరికొత్త లెగో స్టోర్ ప్రారంభోత్సవానికి ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి ప్రత్యేక అతిథిగా హాజరు కానున్నారని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యాంపిల్ సంస్థల నాయకత్వ బృందాలతో కలిసి రానా నూతన స్టోర్‌ను ప్రారంభించనున్నట్లు చెప్పారు. సినీ తారల సందడి, కెమెరాల మెరుపులతో పాటు లెగో అభిమానులకు ఈ వేడుక బాల్య జ్ఞాపకాలను గుర్తుచేసేలా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

# విగ్రహాన్ని అడ్డుకుంటే.. రాష్ట్రాన్ని కదిలిస్తాం!

**కుల వివక్షను సహించేది లేదు.. గుండోజీ రంగదాసు పంతులు విగ్రహం ఏర్పాటయ్యే వరకు పోరాటం**

**నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ**




**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** మహనీయుడు కీ.శే. గుండోజి రంగదాసు పంతులు గారి విగ్రహ ఏర్పాటును కులపరమైన కారణాలతో అడ్డుకోవడం దుర్మార్గమని నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ మండిపడ్డారు. ఒక మహనీయుడి విగ్రహ ఏర్పాటుకు అడ్డంకులు సృష్టిస్తూ కుల వివక్షకు పాల్పడటం ఏమాత్రం సహించబోమని ఆయన హెచ్చరించారు. బండరావిరాల గ్రామంలో గుండోజి రంగదాసు పంతులుగారి విగ్రహ ఏర్పాటు అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విగ్రహ ఏర్పాటు విషయంలో కొత్త ప్రభాకర్ గౌడ్, బంగారి నర్సింగరావు, కూనోజు బిక్షపతి తదితరులు రాజకీయ జోక్యం చేసుకుంటూ కులాన్ని, వృత్తిని కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తూ అడ్డంకులు సృష్టిస్తున్నారని పలువురు ఆరోపించారు. మహనీయుడి సేవలను గుర్తించి విగ్రహం ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుకోవడం తగదన్నారు.

**కుల వివక్షపై పోలీసులకు ఫిర్యాదు**

కులం, వృత్తిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ సీఐకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.
“కుల వివక్షను ఎంతమాత్రం సహించేది లేదు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమిస్తాం. నాయి బ్రాహ్మణుల ఐక్యత, సత్తా ఏమిటో చూపిస్తాం. గుండోజి రంగదాసు పంతులుగారి విగ్రహం ఏర్పాటు జరిగే వరకు పోరాటం ఆగదు” అని బాలకృష్ణ స్పష్టం చేశారు.

**రాష్ట్ర నాయకుల హెచ్చరిక**

విగ్రహ ఏర్పాటుకు అడ్డంకులు కొనసాగితే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు హెచ్చరించారు. మహనీయుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కుల వివక్షకు తావులేకుండా విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంబర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆర్. జయసింహ, సహాయ కార్యదర్శులు మెగిలి రఘు, కంది సత్యం, ప్రచార కార్యదర్శి దుబాయ్ నర్సింగ్, రాష్ట్ర వృత్తిదారుల సంఘం అధ్యక్షులు చెన్నారం మల్లేశం, అబ్దుల్లాపూర్‌మెట్ నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు రంగయ్య, సభ్యులు దాసారం రవి, లంగారి శ్రీను, మల్లేష్, అనిల్, గుండాల రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# ఊట్ పల్లిలో స్మశాన వాటిక, వరద కాలువ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ఊట్ పల్లి గ్రామ ప్రజలు**

**శంషాబాద్ తహసీల్దారు అమరలింగం గౌడ్, జిహెచ్ఎంసి శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావుకు వినతి**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** ఊట్ పల్లిలో స్మశాన వాటిక, వరద కాలువ, నక్షబాట కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఊట్ పల్లి గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని కొత్వాల్ గూడ డివిజన్ ఉట్ పల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమితో పాటు వరధ కాలువ, అస్మశాన వాటిక స్థలాన్ని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేస్తున్నారని, అక్రమంగా ప్రహరీ గోడలు నిర్మిస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం శంషాబాద్ మండలం తహసిల్దార్ అమరలింగం గౌడ్ తో పాటు జిహెచ్ఎంసి శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావులకు ఊట్ పల్లి గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఊట్పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర 78, 79, 81, 82 భూమిని ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసే ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నారని, కిషన్ గూడా, తొండుపల్లి, ఊట్పల్లి గ్రామ ప్రజల శివారులో మిగులు భూమిగా ఉన్న రెండెకరాల విలువైన స్థలం కబ్జాకు గురైందని గ్రామస్తులు ఆరోపించారు. ఈ స్థలంలో ఉన్న స్మశాన వాటికలో సైతం ఉన్న సమాధులను సైతం కూల్చివేసి స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సమీపంలోని కోటిపల్లి నుండి కిషన్ గూడా వెళ్లే నక్ష దారి సైతం కబ్జాకు గురైందని గ్రామస్తులు పేర్కొన్నారు. స్మశాన వాటిక స్థలం మరియు పెద్ద కాలువను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, వరద కాలువను, స్మశాన వాటికను కాపాడాలని



గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వ తేదీ వరకు సేవ సంకల్ప్ అభియాన్ కార్యక్రమం**

**ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని**

**చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్**

**శంషాబాద్ లోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో సేవ సంకల్ప్ అభియాన్ కార్యశాల కార్యక్రమం**

**పాల్గొన్న చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్**






**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం శంషాబాద్ లోని రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సేవ సంకల్ప్ అభియాన్ కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ సూచనలు చేశారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా అలాగే వారి 25 సంవత్సరాల సుదీర్ఘ పరిపాలన ముఖ్య మంత్రిగా ప్రధాన మంత్రిగా వారు చేస్తున్న సేవలను ప్రజలకు వివరించేందుకు గాను సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 17 వ తేదీ వరకు సేవ సంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో సమావేశాలు , స్వచ్ఛభారత్, పాఠశాలలో వ్యాసరచన పోటీలు, అంగన్వాడీ కేంద్రాలలో సేవ కార్యక్రమలు, సీనియర్ సిటిజన్ తో కార్యక్రమలు చేపడుతున్నట్టు తెలిపారు..కృతజ్ఞతగా ప్రతి ఒక్కరూ ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ లబ్దిదారులు తమ ఇళ్లలో దీపాలు వెలిగించి మోదీని ఆశీర్వదించాలని ఎంపీ అన్నారు.
ఈ సమావేశంలో జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కేస్ రత్నం, అందేలా శ్రీరాములు యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పోరెడ్డి నర్సింహారెడ్డి, పాపయ్య గౌడ్, మిద్దె సుదర్శన్ రెడ్డి, శ్రీశైలం , ప్రభాకర్ రెడ్డి, కొమురయ్య, మల్లారెడ్డి, శంకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, యువ మోర్చ అధ్యక్షుడు అభినయ్ గౌడ్, మహిళ అధ్యక్షురాలు మమత రెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ సాధ మల్లారెడ్డి, రాష్ట్ర ,జిల్లా నాయకులు, మండల, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# చుక్కాపూర్ లో ఘనంగా మధ్యలమ్మ తల్లి బోనాలు

తలకొండపల్లి,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో పద్మశాలి మధ్యలమ్మ తల్లి బోనాల ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి,తమ మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని పద్మశాలి కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యలమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,పద్మశాలి సంఘం నాయకులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# విమోచన దినోత్సవానికి తరలిరావాలని పిలుపు

**మేడ్చల్, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో మంగళవారం మహిళా నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ స్కూటీ ర్యాలీ నిర్వహించారు. చార్మినార్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అసెంబ్లీ సమీపంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు కొనసాగింది. స్కూటీలపై పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్చల్ బీజేపీ అధ్యక్షురాలు శైలజ హరినాథ్, ఎల్లంపేట మహిళా అధ్యక్షురాలు పుష్పలత, మహిళా నాయకులు అనిత, సంధ్య, సుజాత, లావణ్య, సునీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# వెల్జాల్ లో రూ.1 లక్షతో నూతన గణేష్ మండపం ప్రారంభం

**తలకొండపల్లి,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని రెండవ వార్డులో నూతనంగా నిర్మించిన గణేష్ మండపాన్ని సోమవారం ప్రారంభించారు. భక్తుల కోరిక మేరకు రూ. 1లక్ష వ్యయంతో శాశ్వత మండపాన్ని నిర్మించినట్లు నిర్మాణ దాత వానరాసి వెంకటేష్ తెలిపారు. మండపాన్ని దాత వానరాసి వెంకటేష్,మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,నాయకులు,యువకులు,వార్డు సభ్యులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మండప నిర్మాణ దాత వానరాసి వెంకటేష్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ వానరాసి రాములమ్మ, ముజ్జుబుర్ రెహమాన్,విజయ్ కుమార్, విష్ణువర్ధన్, ఆంజనేయులు,శ్రీశైలం,
గణేష్,శ్రీరాములు,పాండు,శ్రీను,తిరుపతయ్య,రమేష్,శ్రీకాంత్,విజయ్ కుమార్,బాలకిష్టయ్య,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# లిఫ్ట్ గ్యాప్‌లో పడి పెయింటర్ దుర్మరణం

**ప్రగతినగర్‌లో విషాదం.. భద్రతా చర్యలపై పోలీసుల ఆరా**

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** పెయింటింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు లిఫ్ట్ కోసం వదిలిన ఖాళీలో పడి ఓ పెయింటర్ మృతి చెందిన విషాద ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో మంగళవారం చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్. శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం.. చింతలపూడి వెంకటేశ్వరరావు (55), తండ్రి బాబూరావు, గత 30 ఏళ్లుగా పెయింటర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం సుమారు 10.30 గంటల సమయంలో వెంకటేశ్వరరావు తన కుమారుడితో కలిసి కుంట్లూరు రోడ్డు లోని ప్రగతినగర్‌లోని రాజధాని బ్యాంక్ బిల్డింగ్ పెంట్‌హౌస్‌లో పెయింటింగ్ పనులకు వెళ్లారు. పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి లిఫ్ట్ ఏర్పాటుకు వదిలిన ఖాళీ ప్రదేశంలో నుంచి కిందపడిపోయారు. తీవ్ర గాయాలపాలైన ఆయనను రక్షించేందుకు కుమారుడు వెంటనే కిందకు వెళ్లి అంబులెన్స్‌కు సమాచారం అందించాడు. అయితే అంబులెన్స్ చేరుకునేలోపే వెంకటేశ్వరరావు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.



**భద్రతా చర్యలపై ప్రశ్నలు**

భవన నిర్మాణ సమయంలో తగిన భద్రతా చర్యలు చేపట్టకపోవడం,లిఫ్ట్ గ్యాప్‌ను సురక్షితంగా మూసివేయకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని మృతుడి కుమారుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. భవన నిర్మాణానికి సంబంధించిన బాధ్యతలు కలిగిన బిల్డర్ మల్లెల సుబ్బారావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

**పోలీసుల దర్యాప్తు**

ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు హయత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. భవనంలో భద్రతా ప్రమాణాలు పాటించారా? లిఫ్ట్ గ్యాప్‌కు రక్షణ ఏర్పాట్లు ఉన్నాయా? ప్రమాదానికి అసలు కారణాలేమిటి? అనే అంశాలపై ఎస్సై కే.అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపడుతున్నామని హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.శంకరయ్య తెలిపారు,దర్యాప్తులో వెల్లడయ్యే వాస్తవాల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# జేఆర్ ఫ్రెండ్స్ వినాయకుని దర్శించుకున్న మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:** జేఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని, సందర్శించిన ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్, లంబోదరునికి దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి స్వామివారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటుచేసిన మండపాల నిర్వాహకులకు కమిషనర్ పలు సూచనలు చేశారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతం వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో, పర్యావరణాన్ని కాపాడుతూ, పరిసరాల్లో పరిశుభ్రతను కాపాడాలని, జేఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని, ఆ యొక్క గణనాథుని కోరినట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దారు రాఘవేంద్ర రావు, ఆకుల మహేష్, మడపు శివసాయి, కొత్త గణేష్ గౌడ్, కోరా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

**17న ప్రతి గిరిజన గ్రామంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

**బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి (రాజు పటేల్)**

**బషీరాబాద్ సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం: గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్ది, గిరిజనులకు ప్రత్యేక గుర్తింపు కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కే దక్కుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి రెడ్డి (రాజు పటేల్) అన్నారు. సర్పంచ్ రాంశెట్టి, సొసైటీ డైరెక్టర్ అశోక్ గౌతమ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ..

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారని తెలిపారు.

దీంతో ఎన్నో ఏళ్లుగా ప్రత్యేక గ్రామపంచాయతీ కోసం ఎదురుచూస్తున్న గిరిజన తండాల ప్రజల ఆకాంక్ష నెరవేరిందన్నారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని పేర్కొన్నారు.

గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ నెల 17వ తేదీన ప్రతి గిరిజన గ్రామంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు.

–ప్రతి గిరిజన గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ శ్రేణులు, గిరిజన ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

– తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే.

– గిరిజనులకు ప్రత్యేక గ్రామపంచాయతీలతో స్వయం పాలనకు అవకాశం.



– గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం ప్రాధాన్యత.
– సెప్టెంబర్ 17న ప్రతి గిరిజన గ్రామంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం.
– కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి పిలుపు.

# ప్రజల సేవకు డాక్టరేట్ గౌరవం.. అవార్డును ప్రజలకే అంకితం

**ఈ విజయం నాది కాదు.. ప్రజలది: డాక్టర్ బి. వెంకటేష్**

**చౌడాపూర్ మండల (ప్రజా జ్యోతి)** సెప్టెంబర్ 15: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలంలోని మారుమూల గ్రామమైన చౌడాపూర్‌కు చెందిన బ్యాగరి వెంకటేష్‌కు సమాజ సేవలో విశేష కృషి చేసినందుకు గౌరవ డాక్టరేట్ అవార్డు లభించింది.గత 15 సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ,వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల ప్రజలు,విద్యార్థుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తున్నందుకు ఈ గౌరవం దక్కింది.బ్యాగరి హన్మయ్య,యాదమ్మ దంపతుల కుమారుడైన వెంకటేష్.పరిగి నియోజకవర్గంలోని బాలసదనం,అనాథాశ్రమాల్లోని పిల్లలకు,వివిధ గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించడంతో పాటు విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించారు .మహనీయుల జీవిత చరిత్రలపై క్విజ్,వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించారు. మండల స్థాయిలో పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు .క్రీడా పోటీల్లో విజేతలకు కూడా బహుమతులు అందిస్తూ ప్రోత్సహించారు.కరోనా విపత్కర సమయంలోనూ తనవంతు సహాయ కార్యక్రమాలు చేపట్టారు.ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ, బడుగు,బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు అణగారిన వర్గాల అభివృద్ధికి ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తూ సామాజిక సేవలో ముందుకు సాగుతున్నారు.ఆయన సేవలను గుర్తించిన న్యూఢిల్లీకి చెందిన ఆర్ట్ యూనివర్సిటీ,మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేశారు.డాక్టర్ గీతాంజలి శర్మ,సుప్రీంకోర్టు న్యాయవాది, మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చైర్మన్ డాక్టర్ సీ.వీ.యాదవ్ తదితరుల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టరేట్ గ్రహీత డాక్టర్ బి.వెంకటేష్ మాట్లాడుతూ.తన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించడం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. భవిష్యత్తులోనూ పేద,బడుగు,బలహీన,వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్యతో పాటు వైద్య విద్య అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ గౌరవం తన జీవితంలో మరపురాని మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్న వెంకటేష్.తనకు డాక్టరేట్ అవార్డు రావడానికి కృషి చేసిన సంస్థల ప్రతినిధులకు,తన వెన్నంటే ఉండి సహకరించిన గ్రామ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, రాజకీయ నాయకులకు,సహచర మిత్రులకు, యువజన సంఘాల నాయకులకు,



శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ డాక్టరేట్ అవార్డు నా వ్యక్తిగత విజయం కాదు..నా సేవలకు అండగా నిలిచిన ప్రజలందరి విజయం.అందుకే ఈ గౌరవాన్ని ప్రజలకే అంకితం చేస్తున్నాను అని డాక్టర్ బి.వెంకటేష్ అన్నారు.

# గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసాం

**ఈనెల 17న గిరిజన తండాల్లో సంబరాలు**

**గిరిజనులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాం**

**మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సారథ్యంలో తాండూరులో పర్యటిస్తాం**

**గిరిజనుల మద్దతు బీఆర్ఎస్‌కే ఉంది**

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరేందర్ రెడ్డి**



**తాండూరు, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తాండూరు మండల మాజీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి గుర్తు చేశారు. మంగళవారం రోజు ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెనుకబడిన గిరిజన తండాలను ప్రత్యేక గిరిజన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి వాటికి గ్రామపంచాయతీ హోదా కల్పించిన ఘనత తమ పార్టీకే దక్కుతుందని తాండూరు మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,సీనియర్ నాయకుడు వీరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో గిరిజనులకు పాలనలో భాగస్వామ్యం పెరిగిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజనుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. గిరిజనులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించి వారి హక్కులను పరిరక్షించేందుకు కృషి చేశామని అన్నారు.

ఈ నెల 17న గిరిజన తండాల్లో ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ విలీనం దినోత్సవాన్ని పురస్కరించుకొని సంబరాలు నిర్వహించనున్నట్లు వీరేందర్ రెడ్డి తెలిపారు. తండాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. గిరిజనుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సారథ్యంలో నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సారథ్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటించనున్నట్లు తెలిపారు. గ్రామాలు, తండాల్లో ప్రజలను కలిసి గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు ప్రస్తుత సమస్యలను తెలుసుకుంటామని అన్నారు. గిరిజనులు బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉన్నారని, రాబోయే రోజుల్లో కూడా వారి మద్దతు తమ పార్టీకే ఉంటుందని వీరేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గిరిజనుల



సంక్షేమం కోసం బీఆర్ఎస్ చేసిన కృషిని ప్రజలు గుర్తించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు రామలింగారెడ్డి, తలారి యాదప్ప, పటేల్ ఉమా శంకర్,జి రాకేష్ గౌడ్, ఏ రాములు, కేశవ్ రావ్, జె శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, నాగప్ప,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కలిసి ప్రజలు

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు, అభిమానులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.. పలు శుభ కార్యక్రమాలలో, వినాయక చవితి సందర్భంగా ఉత్సవాల్లో పాల్గొనాలని పలువురూ ఆహ్వానించారు.అదే విధంగా దుండిగల్ శివాజీ వ్యాయామశాల ముదిరాజ్ సంఘం యూత్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను వారు అభినందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అభివృద్ధికి, యువత ఐక్యతకు నూతన కమిటీ మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. యువత క్రీడలు, వ్యాయామం మరియు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, మాజీ ప్యాక్స్ డైరెక్టర్ ఈ.శ్రీనివాస్, నూతన ప్రెసిడెంట్ ఉప్పరి శివ భార్గవ్, వైస్ ప్రెసిడెంట్ కొరివి శ్రీకాంత్, జనరల్ సెక్రెటరీ తంబలి సతీష్, కోశాధికారి వేణు, సభ్యులు నాగరాజు, శివ, నవీన్, రాజు, ప్రకాష్, దత్తు, అరుణ్, అభి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీ

**ర్యాలీలో పాల్గొన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం**



**షాబాద్ సెప్టెంబర్ 15 ( ప్రజాజ్యోతి ):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో షాబాద్ పట్టణంలో భారీ తిరంగా బైక్ ర్యాలీ ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జాతీయ జెండా మన దేశ సార్వభౌమత్వానికి, ఐక్యతకు, సమగ్రతకు ప్రతీక అని నాయకులు పేర్కొన్నారు. త్రివర్ణ పతాకంలోని ప్రతి రంగు దేశ ప్రజల్లో దేశభక్తి, త్యాగం, శాంతి, అభివృద్ధి పట్ల స్ఫూర్తిని నింపుతుందని తెలిపారు.జాతీయ జెండాను గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని, దేశం పట్ల గౌరవం, బాధ్యత, ఐక్యతను చాటేలా ప్రతి ఒక్కరూ జాతీయ జెండా ప్రాధాన్యతను గుర్తించాలని నాయకులు పిలుపునిచ్చారు. భారీ సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని బైక్‌లపై ర్యాలీగా తరలివెళ్లారు. దేశభక్తి నినాదాలతో షాబాద్ పట్టణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో మద్దూరి మాణయ్య శ్రీశైలం కూతురు మహేందర్ లంబాడి కిరణ్ సర్పంచ్ బంధయ్య రాజీవ్ రెడ్డి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరాలిచ్చే దేవున్ని విషానిచ్చే కెమికల్స్ తో తయారు చేయడం ఎక్కడి ఆచారం? భవిష్యత్తుకు ప్రమాదం..

**మట్టితో గణనాథులను చేసే సనాతన శిల్ప కళాకారులు అంతరించకుండా కాపాడుదాం..**

**భాజపా ఎండోన్మెంట్ సెల్ ధార్మిక రంగారెడ్డి జిల్లా జాయింట్ కన్వీనర్ నరేష్ కుమార్..**

**ఉచితంగా మట్టి గణపతి పంపిణీ చేసిన నరేష్ కుమార్..**



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి)** వరాలిచ్చే దేవున్ని విషాన్నిచ్చే కెమికల్స్ తో తయారు చేయడం ఎక్కడి ఆచారమని, మన చేతులతోనే, తెలిసి మరీ ప్రకృతిని విషతుల్యం చేయడం సమంజసం కాదని, కాబట్టి మట్టితో గణనాథులను చేసే సనాతన శిల్ప కళాకారులు అంతరించి పోకుండా కాపాడే భాద్యత మనదే అని భాజపా ఎండోన్మెంట్ సెల్ ధార్మిక రంగారెడ్డి జిల్లా జాయింట్ కన్వీనర్, మరకత శివలింగ నామ కరణ భక్తుడు నరేష్ కుమార్ (సతీష్ కుమార్) పిలుపు నిచ్చారు. సోమవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని, శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ ఆద్వర్యంలో భక్తలకు ఉచితంగా శ్రేష్టమైన మట్టి గథపతి ప్రతీమలను పంచడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ గత 60 సంత్సరాల నుండే విషతుల్యమైన సిరమిక్, కెమిల్స్ రంగులతో గణనాథుని ప్రతిమలను తయారు చేసి ప్రకృతి వినాషనానికి కారణమవుతున్నారని, ఇది సనాతన సంస్కృతికి విరుద్ధమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఉదాహారణకు శంకర్ పల్లి లో స్వర్గీయ ఆవు సుల యాదగిరి శ్రష్ఠమైన పుట్ట మటి, నది వంద్రు మట్టి తో వినాయక ప్రతిమలను తయారు చేసి, లాభాపేక్ష లేకుండా కేవలం సాహిత్యం తీసుకొని ఇచ్చే వారని గుర్తు చేశారు. నేడు అతని మరణం తో ఆ కళ, ఆచారం అతని తోనే అంతరించి పోవడం చాలా భాధాకరం అన్నారు. కాబట్టి ఇకనుండైనా గ్రామీణ ప్రాంతాలలోని ఇలాంటి కళాకారులను వెలుగులోనికి తెచ్చి ప్రోత్సహించేలా, సనాతన హిందూ ధర్మన్ని బల పరిచేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వారికి సరైన ప్రోత్సాహకాలను అందించాలే ప్రతీ ఒక్కరు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ ఎగ్జక్యూటివ్ సభ్యులు వైభవ్, నర్సింహా రెడ్డి, మధు, మురళీ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. మట్టి వినాయక ప్రతిమలను తీసుకున్న భక్తులు సేవా ఫౌండేషన్ సేవలను, భాజపా ఎండోన్మెంట్ సెల ధార్మిక సంస్థ ఆశయాలను కొనియాడారు.

# బుల్కాపూర్ గ్రామంలో మట్టి గణనాథుని విగ్రహం ఏర్పాటు



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి )** మండలంలోని గ్రామాల్లో,మున్సిపల్ పరిధిలోని వార్డులలో వినాయక చవితి పండుగ పురస్కరించుకొని భారీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ వార్డులో నవయుగ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువజన సంఘం సభ్యులు ప్రత్యేక ఆకర్షణతో మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పర్యావరణ కాలుష్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు. గ్రామాల్లోని యువజన సంఘాల ఆధ్వర్యంలో సంఘ భవనాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద, పురవీధులలో భక్తులు పెద్ద ఎత్తున విగ్రహాల వద్ద ప్రత్యేక భజన కార్యక్రమాలను నిర్వహించారు. కాగా పట్టణ కేంద్రంలో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

# భక్తిశ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు

నాగారంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ నీరటి లక్ష్మి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఏనుగుల శ్రీనివాస్



**ధారూర్, సెప్టెంబర్ 14( ప్రజా జ్యోతి):** మండలం పరిధిలోని నాగారం గ్రామంలోని వినాయక చవితి ఉత్సవాలు గ్రామ ప్రజలు భక్తి పారవశ్యంతో నిర్వహించారు. వార్డులో ప్రతిష్ఠించిన శ్రీ గణేశుడిని గ్రామ సర్పంచ్ నీరటి లక్ష్మీ శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హారతి సమర్పించి గ్రామ ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణపతి ఆశీస్సులతో గ్రామం మరింత అభివృద్ధి సాధించి, ప్రతి కుటుంబం ఆనందంతో జీవించాలని ఆకాంక్షించారు. ఉత్సవాలు ప్రజల్లో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం మల్లేష్ గౌడ్, మహేష్ గౌడ్ మరియు వారి సహచరులు సర్పంచ్ నీరటి లక్ష్మీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఏనుగుల శ్రీనివాస్‌తో పాటు గ్రామ పెద్దలను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువజనులు, మహిళలు, భక్తులు మరియు గ్రామస్తులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

# శంకర్ పల్లి పట్టణంలో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఉచిత వినాయక విగ్రహాల పంపిణీ



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి )** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సామాజిక సమరసత వేదిక శంకరపల్లి ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్, శంకరపల్లిలో ప్రజలకు వినాయక విగ్రహాలను సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. విఘ్నాలను తొలగించి విజయాన్ని ప్రసాదించే వినాయకుడు జ్ఞానానికి, వివేకానికి, ఐక్యతకు ప్రతీక అని వేదిక ప్రతినిధులు తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ధర్మరక్షణ, ప్రజల ఐక్యతకు గొప్ప స్ఫూర్తిగా నిలవగా, లోకమాన్య బాలగంగాధర తిలక్ వినాయక ఉత్సవాలను సామూహికంగా నిర్వహించి ప్రజల్లో జాతీయ భావాన్ని, ఐక్యతను పెంపొందించారని పేర్కొన్నారు. వినాయక ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలుగానే కాకుండా ప్రజల మధ్య సోదరభావం, సామాజిక సమరసత, దేశభక్తిని పెంపొందించే వేదికలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, ఈశ్వరయ్య, హరి శంకర్, కృష్ణయ్య, ఆకాష్, వైభవ్, ప్రశాంత్, నవీన్, బసవరాజ్, అచ్చిరెడ్డి, ఆనందం, శంకర్, వంశీ,లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర రావు, కవ్వగూడెం శ్రీను.

# కాంగ్రెస్ బలోపేతానికి మహేష్‌కుమార్ గౌడ్ కృషి అభినందనీయం

టీపీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్లు పూర్తి చేసిన సందర్భంగా కొత్తకుర్మ దంపతుల శుభాకాంక్షలు



**అబ్దుల్లాపూర్‌మెట్టు, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** టీపీసీసీ అధ్యక్షుడిగా రెండు వసంతాలు పూర్తి చేసుకున్న బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను టీపీసీసీ కార్యదర్శి,కొత్త కుర్మ శివకుమార్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ మాట్లాడుతూ.. టీపీసీసీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంలో విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యకర్తలకు అండగా నిలుస్తూ, నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుతూ పార్టీకి మరింత బలం చేకూర్చుతున్నారని అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, అంకితభావం, కార్యకర్తల పట్ల ఆప్యాయత మహేష్‌కుమార్ గౌడ్ నాయకత్వానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, పార్టీ శ్రేణులను ఐక్యంగా ముందుకు నడిపించడంలో ఆయన పాత్ర అభినందనీయమన్నారు. టీపీసీసీ అధ్యక్షుడిగా మరిన్ని విజయాలు సాధించి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ కార్యకర్తల సంక్షేమానికి ఆయన నాయకత్వం మరింత దోహదపడాలని కొత్తకుర్మ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు.

# పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ సన్మానించిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పదవి బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గాంధీభవన్ లో వారిని కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి , దీపక్ జాన్ తదితరులు పాల్గొన్నారు..

# పోలీస్ స్టేషన్‌లోనే దాడికి యత్నమా?

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్‌లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ, పీఆర్వోలపై దాడికి యత్నం జరిగిందన్న ఘటనపై వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్రంగా స్పందించారు. పోలీస్ స్టేషన్‌లోనే ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం ఆందోళనకరమని పేర్కొంటూ, ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా భిన్నాభిప్రాయాలు ఉండటం సహజమేనని, అయితే ఆ విభేదాలను వ్యక్తులపై దాడులు చేసే స్థాయికి తీసుకెళ్లడం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆనంద్ అన్నారు. ఈ ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ స్టేషన్‌లోనే దాడికి ప్రయత్నం జరగడం పట్ల సమగ్ర దర్యాప్తు అవసరమని ఆయన పేర్కొన్నారు. రాజకీయ విభేదాల పేరుతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకూడదన్నారు. రాజకీయ నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సూచించారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగ జరుపుకోవాలి.

నిమజ్జనం యాత్రలో డీజేలు నిషేధం.

14 మంది డీజే ఆపరేటర్ల బైండోవర్ చేసిన పోలీస్ లు

హద్దు మెరితే చర్యలు తప్పవు

పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్



**తాండూరు సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి :-** ఈనెలలో జరుగునున్న గణేష్ ఉత్సవాలు ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ వినాయక మండపాల నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా నిర్వహించే వినాయక శోభాయాత్ర (నిమర్జనం) సమయంలో ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు గాను ముందస్తు చర్యలలో భాగంగా 14 మంది డీజే ఆపరేటర్లను స్థానిక తహశీల్దార్ వెంకటేష్ ప్రసాద్ ముందు బైండోవర్ చేశామని చెప్పారు. ప్రతి యేటా మాదిరిగా ఎన్ని హెచ్చరికలు చేసినప్పటికీ వినాయక నిమజ్జనంలో నిబంధనలకు విరుద్ధంగా డీజీలను ఏర్పాటు చేసే విధానానికి స్వస్తి పలకాలనే లక్ష్యంతోనే డిజే యజమానులపై చట్టరితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీజే ఆపరేటర్ల కు రెండు లక్షల సొంత పూచికత్తుతో బాండుపై ఒప్పందం ప్రకారం అట్టి వ్యక్తులను బైండ్ ఓవర్ చేయడం జరిగిందని వివరించారు. వినాయక నిమజ్జనానికి వినాయక మండపం సభ్యులు, యువకులు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నూతన ఆర్ఐకి స్వాగతం

పదోన్నతి పొందిన సిబ్బందికి అభినందనలు

ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలి

ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా నుంచి బదిలీపై వికారాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన ఆర్ఐ కె. అశోక్ మంగళవారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లాలో విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో విధులు నిర్వహిస్తూ ఇటీవల ఏఎస్ఐ నుంచి ఎస్ఐగా పదోన్నతి పొందిన నారాయణమ్మ, సంగమేష్, హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐగా పదోన్నతి పొందిన శంకరయ్య, కిష్టయ్య, పండు, జైపాల్ రెడ్డిలు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు. పదోన్నతికి అనుగుణంగా మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.

# ఘనంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ బి.వెంకటేష్‌కు సన్మానం

చౌడాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు బి.శ్రీనివాసులు,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బి.రాము,గ్రామ ఉపసర్పంచ్ బి.రాజు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 15 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని న్యూఢిల్లీలో గౌరవ డాక్టరేట్ అవార్డు పొందిన చౌడాపూర్ మండలానికి చెందిన డాక్టర్ బి.వెంకటేష్‌ను చౌడాపూర్ మండల కేంద్రంలో పూలే అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.వెంకటేష్‌కు పూలమాలలు వేసి,శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. చౌడాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తికి గౌరవ డాక్టరేట్ అవార్డు లభించడం ఎంతో సంతోషకరమైన విషయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. సమాజ సేవలో డాక్టర్ బి.వెంకటేష్ చేస్తున్న కృషికి దక్కిన గుర్తింపే ఈ గౌరవ డాక్టరేట్ అని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరింత బాధ్యతతో సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ,ఎస్సీ,ఎస్టీ,బీసీ,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి అండగా నిలవాలని పూలే అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆకాంక్షించారు. ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని కోరుతూ డాక్టర్ బి.వెంకటేష్‌కు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు బి.శ్రీనివాసులు,చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బి.రాము,చౌడాపూర్ గ్రామ ఉపసర్పంచ్ బి.రాజు,బీఆర్ఎస్ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు సేవ్వ రమేష్,గ్రామ మాజీ ఉపసర్పంచ్ బి.నర్సింలు,పూలే అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బి.నర్సింలు,కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు సేవ్వ యాదయ్య,సేవ్వ జంగయ్య,బి.కృష్ణయ్య,బి.విజయ్,శ్యామ్,సేవ్వ గణేష్,చౌడాపూర్ మండల మాజీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బి.నరేష్ చరణ్,బి.రాజు,సేవ్వ భాస్కర్,బి.యాదగిరి,బి. యాదయ్య,బి. గణేష్,కాంత్,బి.రాజు,బి.ప్రేమ్ కుమార్,మా హేష్,నవీన్,పూలే యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి పట్టణంలో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఉచిత వినాయక విగ్రహాల పంపిణీ




**శంకర్ పల్లి: సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి )** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సామాజిక సమరసత వేదిక శంకరపల్లి ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్, శంకరపల్లిలో ప్రజలకు వినాయక విగ్రహాలను సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. విఘ్నాలను తొలగించి విజయాన్ని ప్రసాదించే వినాయకుడు జ్ఞానానికి, వివేకానికి, ఐక్యతకు ప్రతీక అని వేదిక ప్రతినిధులు తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ధర్మరక్షణ, ప్రజల ఐక్యతకు గొప్ప స్ఫూర్తిగా నిలవగా, లోకమాన్య బాలగంగాధర తిలక్ వినాయక ఉత్సవాలను సామూహికంగా నిర్వహించి ప్రజల్లో జాతీయ భావాన్ని, ఐక్యతను పెంపొందించారని పేర్కొన్నారు. వినాయక ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలుగానే కాకుండా ప్రజల మధ్య సోదరభావం, సామాజిక సమరసత, దేశభక్తిని పెంపొందించే వేదికలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, ఈశ్వరయ్య, హరి శంకర్, కృష్ణయ్య, ఆకాష్, వైభవ్, ప్రశాంత్, నవీన్, బసవరాజ్, అచ్చిరెడ్డి, ఆనందం, శంకర్, వంశీ,లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర రావు, కవ్వగూడెం శ్రీను.

# పట్టా భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం.. నిలిపివేయాలని వినతి



**మోమిన్‌పేట్: సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో తన పట్టా భూమిలో అక్రమంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నారని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన మంగలి నగేష్ కుటుంబ సభ్యులు మంగళవారం ఎంపీడీవో సృజన సాహిత్యకు వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్ 438/అ2/4/1/1/1/1/1/1/1లోని తన పట్టా భూమిలో బేగరి మల్లమ్మకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతోందని నగేష్ పేర్కొన్నారు. ఈ విషయంపై ఇప్పటికే గ్రామ కార్యదర్శి, ఎంపీడీవో, తహసీల్దార్, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదన్నారు. అధికారులు స్థల పరిశీలన చేసి పట్టా పాసుపుస్తకం, భూ భారతి రికార్డులు, భూమి హద్దులను పరిశీలించి యాజమాన్య హక్కులను నిర్ధారించే వరకు నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఈవీఎం గోడౌన్‌లో భద్రతపై కలెక్టర్ ఆరా





**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సోమవారం అదనపు కలెక్టర్ వెంకటాచారితో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్‌ను తెరిచి, అక్కడ భద్రపరిచిన ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర ఎన్నికల సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోడౌన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర ఎన్నికల సామగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్ఓ స్వర్ణలత, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ హాలీ, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి తండాలో ఓటర్ల సవరణకు శ్రీకారం

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం చంద్రశేఖర్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 15 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్ల హాజరు కార్యక్రమాన్ని నిర్వహించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు మండల అభివృద్ధి అధికారి సోమలింగం ఎదుట హాజరై,తమ ఓటు హక్కు తొలగిపోకుండా అవసరమైన ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు ఓటర్లకు అవసరమైన సూచనలు అందించారు. నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా రెండు గుర్తింపు లేదా అర్హత పత్రాలను సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు అని,దాన్ని బాధ్యతగా కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చవిలి గుండ్య,ఫీల్డ్ అసిస్టెంట్ అశ్విని నాయక్,పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అనుభవాన్ని సేవగా మార్చిన మహోన్నత ప్రయాణం...

శ్రీ జొన్నదుల శివ ప్రసాద్ "పద్మ చక్ర అవార్డు -- 2026



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి )** అనుభవాన్ని సేవగా మార్చిన మహోన్నత ప్రయాణం...
శ్రీ జొన్నదుల శివ ప్రసాద్ "పద్మ చక్ర అవార్డు -- 2026"లిలి ఆరోగ్యం, శారీరక దారుఢ్యం, యోగా, మార్షల్ ఆర్ట్స్ మరియు ప్రత్యామ్నాయ ఆరోగ్య విధానాల రంగాల్లో విశిష్ట సేవలు ప్రజల ఆరోగ్యమే తన జీవిత లక్ష్యంగా భావించి, దశాబ్దాల అనుభవాన్ని సమాజ సేవకు అంకితం చేసిన శ్రీ జొన్నదుల శివ ప్రసాద్ తన విశిష్ట సేవలకు గుర్తింపుగా 11 సెప్టెంబర్ 2026న జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో "పద్మ చక్ర అవార్డు -- 2026"ను అందుకున్నారు.
శారీరక దారుఢ్యంపై ఆసక్తితో ప్రారంభమైన ఆయన ప్రయాణం, కాలక్రమేణా అనేక ఆరోగ్య రంగాల్లో విశేష అనుభవంగా రూపుదిద్దుకుంది.
12 సంవత్సరాల పాటు బాడీ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ మరియు వెయిట్ లిఫ్టింగ్లో సాధన చేసి, అనంతరం ట్రైనర్గా సేవలందిస్తూ ఎంతోమందికి శారీరక దృఢత్వంపై శిక్షణ అందించారు.
ఆయన సేవా ప్రస్థానంలో మరో ముఖ్యమైన అధ్యాయం కరాటే. 15 సంవత్సరాలుగా కరాటే ట్రైనర్గా కొనసాగుతూ యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ధైర్యం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించేందుకు కృషి చేశారు. గత 15 సంవత్సరాలుగా యోగా సాధన మరియు శిక్షణ ద్వారా శరీరం--మనస్సు సమతుల్యత, ఆరోగ్యకరమైన జీవన విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.
ఆరోగ్య సేవలో భాగంగా, గత 6 సంవత్సరాలుగా ఆక్యుపంక్చర్ మరియు ఆక్యుప్రెషర్ స్పెషలిస్ట్గా సేవలందిస్తూ, తన అనుభవం మరియు పరిజ్ఞానాన్ని ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వినియోగిస్తున్నారు.
ఒక వ్యక్తి... అనేక రంగాలు... ఒకే లక్ష్యం --- ఆరోగ్యవంతమైన సమాజం!బాడీ, పవర్ మరియు వెయిట్ లిఫ్టింగ్తో ప్రారంభమైన ప్రయాణం...
కరాటేలో శిక్షణగా మారి...
యోగా ద్వారా ఆరోగ్య సందేశంగా విస్తరించి...
ఆక్యుపంక్చర్, ఆక్యుప్రెషర్ ద్వారా ఆరోగ్య సేవగా పరిణమించింది.
దశాబ్దాల కృషి, నిరంతర సాధన, అపారమైన అనుభవం మరియు సమాజ సేవ పట్ల అంకితభావానికి గుర్తింపుగా లభించిన "పద్మ చక్ర అవార్డు -- 2026" ఆయన సేవా ప్రస్థానానికి ఒక ప్రతిష్ఠాత్మక మైలురాయి.
ఇది కేవలం ఒక పురస్కారం కాదు...
ఒక జీవితకాల సాధనకు లభించిన గౌరవం.
ఒక సేవా సంకల్పానికి లభించిన గుర్తింపు.
ఎందరో జీవితాలకు ఆరోగ్య స్ఫూర్తిని అందించిన వ్యక్తిత్వానికి లభించిన సత్కారం.శ్రీ జొన్నదుల శివ ప్రసాద్
"పద్మ చక్ర అవార్డు -- 2026" అందుకున్న సందర్భంగా హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు!

# ప్రతి పేదవానికి విద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఐలయ్య గౌడ్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి )** ప్రతి పేదవానికి విద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఐలయ్య గౌడ్ ప్రతి పేదవానికి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విద్యారంగంలో అనేక మార్పులు, సంస్కరణలు చేపడుతున్నారని కాంగ్రెస్ నాయకురాలు, మాజీ కౌన్సిలర్ శ్రీమతి గూడవరమ్మ ఐలయ్య గౌడ్ అన్నారు.రోడా మేస్త్రి నగర్ డివిజన్, శ్రీనివాస్ నగర్లోని మగ్దూం నగర్ ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత యూనిఫాంలు, బెల్టులు, షూలను గూడవరమ్మ ఐలయ్య గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు మాత్రమే అందించేవారని, గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రభుత్వ పాఠశాలలకు అనేక మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పిస్తూ వాటిని మరింత బలోపేతం చేస్తున్నారని తెలిపారు.విద్యతోనే భవిష్యత్తు బలోపేతం అవుతుంది" అనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి విద్యాసంస్థల్లో అనేక మార్పులు తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.
ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్కేజీ, యూకేజీ విద్యను ప్రవేశపెట్టడం ద్వారా చిన్నారులకు ప్రాథమిక విద్యను మరింత అందుబాటులోకి తీసుకువస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.అలాగే, పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయడంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ కనా శ్రీశైలం గౌడ్, హనుమంత్ రెడ్డి, భూపతిరెడ్డి నాయకత్వంలో కృషి చేయడం జరిగిందని ఆమె తెలిపారు. కాంగ్రెస్తోనే అభివృద్ధి




రాష్ట్రం విద్యారంగంలో ముందువరుసలో నిలిచేలా ప్రభుత్వం, ఉపాధ్యాయులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని గూడవరమ్మ ఐలయ్య గౌడ్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. కిషన్ , ఉపాధ్యాయులు డి. మైపాల్, జి. చంద్రకళ, కె. బ్లెస్సీ, కె. శైలజ, పి. గాయత్రి మరియు ప్రీ-ప్రైమరీ టీచర్ శ్రీమతి

# ప్రశాంతంగా నిమజ్జనం.. పరిశుభ్రంగా పుష్కరిణి

చేవెళ్లలో పుష్కరిణిని పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

**చేవెళ్ల సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేవెళ్లలో నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా చేవెళ్లలోని శ్రీ వెంకటేశ్వరస్వామి పుష్కరిణిని రెవెన్యూ, మున్సిపల్, పోలీసు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పరిశీలించారు. నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆర్డీవో పార్థసింహారెడ్డి, ఎమ్మార్వో కృష్ణయ్య, మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమత వెంకట్రెడ్డి, కమిషనర్ యాదగిరి, మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, వైస్చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు పుష్కరిణి వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

పారిశుధ్యానికి ప్రాధాన్యం



పుష్కరిణి వద్ద మున్సిపల్ సిబ్బందితో నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలని, సరిపడా విద్యుత్ దీపాలు, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిమజ్జనం అనంతరం పూజా సామగ్రి, ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వెంటనే తొలగించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పుష్కరిణి నీరు కలుషితం కాకుండా, పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈతగాళ్లు అందుబాటులో

నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నిపుణులైన ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. భక్తుల భద్రతకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ట్రాఫిక్కు ప్రత్యేక ప్రణాళిక

వినాయక విగ్రహాల ఊరేగింపు సమయంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ మార్గాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. నిమజ్జనానికి వచ్చే ప్రతి వినాయక మండపానికి అవసరమైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
వినాయక నిమజ్జనం భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని, అదే సమయంలో పర్యావరణ పరిరక్షణ కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. పుష్కరిణిలో ప్లాస్టిక్, పూజా సామగ్రి, ఇతర వ్యర్థాలు వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేయాలని భక్తులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా.. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



బోయిన్ పల్లి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):ఽపేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. మంగళవారం పికెట్లో కార్ఖానా, పికెట్, మారేడ్పల్లి ప్రాంతాల్లోని 9 రేషన్ షాపుల పరిధిలో 9,156 కుటుంబాల లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

. సంక్షేమ పథకాలకు కీలక పత్రం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు అర్హత కల్పించే ముఖ్యమైన పత్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ఉచిత సన్నబియ్యం, ఆరోగ్యశ్రీ తదితర సంక్షేమ ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.. అర్హులందరికీ పథకాలు అందేలా కృషి కంటోన్మెంట్ నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ ఇచ్చారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా అధికారులతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్స్ అధికారులు ఏఎస్ఓ కృష్ణవేణి, ఇన్స్పెక్టర్ కిరణ్మయి, కాంగ్రెస్



పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

.మల్లికార్జున కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్



**బోయిన్పల్లి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ పరిధిలోని మల్లికార్జున కాలనీ రోడ్ నంబర్--4లో వర్షపు నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ స్వయంగా పరిశీలించారు.భారీ వర్షాల కారణంగా రోడ్డుపై పెద్దఎత్తున నీరు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కాలనీ వాసులు ముద్దం నర్సింహ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన వెంటనే స్పందించి ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వర్షపు నీరు నిలిచిపోవడానికి గల కారణాలు, డ్రైనేజీ సమస్యలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి, వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.సమస్యను పరిశీలించిన అధికారులు రోడ్డును క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన కొలతలు తీసుకుని తదుపరి చర్యల కోసం వెళ్లారు. ప్రజలకు పదేపదే ఇబ్బందులు తలెత్తకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ముద్దం నర్సింహ యాదవ్ కోరారు.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని ముద్దం నర్సింహ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు, ప్రసాద్, ఓబుల్ రెడ్డి, శ్రీశైలం, మనోహర్ యాదవ్, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కొత్త రేషన్ కార్డులు వరం



**కొంపల్లి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొంపల్లి 288వ డివిజన్లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఆదిరెడ్డి మోహన్రెడ్డి, పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి మోహన్రెడ్డి మాట్లాడుతూ.. పేద, అర్హులైన కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు అందించడం అభినందనీయమన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లోనూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అనంతరం వినాయక చవితి సందర్భంగా పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను నాయకులు సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కాలనీల్లో పర్యటిస్తూ స్థానిక సమస్యలను పరిశీలించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణేశ్ నిమజ్జనాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు సుదర్శన్రెడ్డి, టీపీసీసీ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారం గోపాల్రెడ్డి, జయభేరి గోపాల్రెడ్డి, షేక్ ఇబ్రహీం, అంజి ముదిరాజ్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనానికి గురైన విద్యుత్ మీటర్ అధికారులకు అప్పగింత!


అధికారుల ఆదేశాలతో తొలగించిన చోటే బిగించిన విద్యుత్ మీటర్

విద్యుత్ లైన్మెన్ను హెచ్చరించిన అధికారులు

**ఆదిభట్ల సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి:** విద్యుత్ అధికారులు ఆదేశాలతో బాధితుల ఇంటికి విద్యుత్ మీటరును, తొలగించిన చోటే బిగించారు. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గత పది రోజుల క్రితం, బొంగులూరు ఇందిరమ్మ కాలనీలో దొంగతనానికి గురైన విద్యుత్ మీటరు. బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో, విద్యుత్ అధికారులకు అప్పగించిన లైన్మెన్. బాధితుల ఫిర్యాదు మేరకు ఆదిభట్ల విద్యుత్ అధికారి ఆదేశాలతో మంగళవారం బాధితుల ఇంటికి అమర్చిన విద్యుత్ సిబ్బంది. సదరు లైన్మెన్ను ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని, అధికారులు హెచ్చరించడం జరిగింది.




# వినాయక ఉత్సవాలకు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి ఆహ్వానం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బీఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పటేల్గూడ సంక్షేమ సంఘం సభ్యులు జీహెచ్ఎంసీ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కలిసి, కాలనీలో భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన వినాయక మండపానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొనాలని ఆహ్వానించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను సంఘం సభ్యులు ఆయనకు వివరించారు. భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శేఖర్ ఆనంద్, శోభన్తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొలిగిద్ద సత్యనారాయణ

క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తా



**మొయినాబాద్: సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీలో కీలక నియామకం జరిగింది. మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బొలిగిద్ద సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఆయనను మండల అధ్యక్షుడిగా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా బొలిగిద్ద సత్యనారాయణ మాట్లాడుతూ.. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే మార్గదర్శకత్వంలో, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీని మొయినాబాద్ మండలంలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భారత్, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మొయినాబాద్ మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని బొలిగిద్ద సత్యనారాయణ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కార్యకర్తలు, నాయకులు, ప్రజల సమన్వయంతో పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు

యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్, సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి:** టీపీసీసీ అధ్యక్షులు శమహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా గాంధీ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

# గణేష్ నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న చెన్నగౌని రవీందర్ గౌడ్



**అబ్దుల్లాపూర్‌మెట్టు, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** హయత్‌నగర్ కాసుబాగ్ జెండా వద్ద వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో హయత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగౌని రవీందర్ గౌడ్ పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మండపానికి విచ్చేసిన ఆయనను కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చెన్నగౌని రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా, జ్ఞానానికి ప్రతీకగా గణనాథుడు భక్తులచే విశేషంగా పూజలందుకుంటున్నారని అన్నారు. హిందువులు నిర్వహించే ప్రతి శుభకార్యానికి ముందుగా గణపతిని పూజించడం అనాదిగా వస్తున్న సంప్రదాయమని తెలిపారు. గణనాథుడి ఆరాధనతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సర్వశుభాలు కలగాలని ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా కాలనీల్లో యువత ముందుండి గణేష్ మండపాలను ఏర్పాటు చేసి నవరాత్రుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు సేవా కార్యక్రమాలను చేపడుతున్న యువతను అభినందిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొంటూ గణనాథుడి నామస్మరణతో వేడుకలకు మరింత శోభ తీసుకురావడం సంతోషకరమన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, యువత సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

# అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు ముమ్మరం

సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి సృజన






**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ అనధికార నిర్మాణాలను గుర్తించి, భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించే లక్ష్యంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూడు జోన్ల పరిధిలో నేడు క్షేత్రస్థాయిలో తనిఖీలు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగించింది. సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు 14 అనధికార నిర్మాణాలను గుర్తించగా, 13 నిర్మాణాల కూల్చివేతలు చేపట్టారు మరియు 8 నోటీసులు జారీ చేశారు.

జోన్‌ల వారీగా కూల్చివేతలు

సెరిలింగంపల్లి జోన్: 5, కూకట్‌పల్లి జోన్: 2

కుత్బుల్లాపూర్ జోన్: 6, సైబరాబాద్ వ్యాప్తంగా అనధికార నిర్మాణాల గుర్తింపు నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యల వరకు క్షేత్రస్థాయి బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయి. గుర్తించిన కేసులపై నిర్దేశిత విధానం, అమలులో ఉన్న నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడుతున్నారు. అనధికార నిర్మాణాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, గుర్తించిన ప్రతి ఉల్లంఘనపై ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, సంబంధిత ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని కమిషనర్, సీఎంసీ అధికారులను ఆదేశించారు. అనధికార నిర్మాణాలను అరికట్టడం, నిర్దేశిత భవన నిర్మాణ నిబంధనలను అమలు చేయడం లక్ష్యంగా మూడు జోన్ల పరిధిలో తనిఖీలు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను సీఎంసీ నిరంతరం కొనసాగిస్తుంది.

# పెదవేడులో వెలుగులు నింపిన నూతన వీధిలైట్లు

గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత.. ప్రజల భద్రతే లక్ష్యం: సర్పంచ్ చక్కటి సులోచన



**షాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** షాబాద్ మండలంలోని పెదవేడు గ్రామంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా నూతనంగా ఏర్పాటు చేసిన వీధిలైట్లను గ్రామ సర్పంచ్ చక్కటి సులోచన ప్రారంభించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ స్విచ్ ఆన్ చేసి వీధిలైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చక్కటి సులోచన మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన వీధులు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో వెలుతురు సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాత్రివేళల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా, గ్రామంలో సురక్షిత వాతావరణం కల్పించడంలో వీధిలైట్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల సహకారం ఎంతో కీలకమని, ప్రజల సూచనలు, అవసరాలను పరిగణనలోకి తీసుకుని మౌలిక సదుపాయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తామని సర్పంచ్ తెలిపారు. నూతన వీధిలైట్ల ఏర్పాటుతో గ్రామంలో రాత్రివేళ వెలుతురు సౌకర్యం మెరుగుపడటంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను దర్శించుకున్న ముద్దం నర్సింహా యాదవ్



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పీవీ ఎంక్లేవ్, రామ్ చరణ్ టవర్స్, గంగపుత్ర సంఘం, టీచర్స్ కాలనీ, మాల బస్తీ, ఎస్సీ బస్తీ, వెస్లీ టీచర్స్ కాలనీ, మందుల బస్తీ చౌరస్తా, శ్యాంసుందర్ గణేష్ మండపాలతో పాటు హస్మత్‌పేట్ ఎస్సీ బస్తీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని మండపాల నిర్వాహకులకు సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, ఉత్సవాల్లో అందరూ సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువత, మండపాల నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా శివశంకర్‌గౌడ్

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**చేవెళ్ల, సెప్టెంబరు 15 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా భానూరి శివశంకర్‌గౌడ్ నియమితులయ్యారు. రాష్ట్ర కార్మిక విభాగం చైర్మన్ రాంబ ప్రకాష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నల్లా సంజీవరెడ్డి సంయుక్తంగా ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ నియామకంపై చేవెళ్ల ప్రాంత కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ శివశంకర్‌గౌడ్‌ను అభినందించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని నాయకులు పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినాయకత్వానికి, కార్మిక విభాగం రాష్ట్ర నాయకులకు శివశంకర్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. తనను ప్రోత్సహించిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, జిల్లా కార్మిక విభాగం నాయకురాలు జ్యోతి భీమ్‌భరత్‌తో పాటు రాంబ ప్రకాష్‌గౌడ్, నల్లా సంజీవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గుంతల రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

ప్రజల ఇబ్బందులు గుర్తించి స్పందించిన కౌన్సిలర్, మాజీ సర్పంచ్



**చేవెళ్ల సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద గ్రామ ప్రధాన రహదారిపై వర్షాలకు ఏర్పడిన గుంతలకు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు. కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు, మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా చాప మొరం పోయించి రోడ్డును బాగు చేయించారు. వర్షాలతో రోడ్డుపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి వెంటనే స్పందించినందుకు స్థానికులు కౌన్సిలర్, మాజీ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

# అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు

మున్సిపల్ చైర్ పర్సన్ సమత వెంకట్ రెడ్డి
ఇబ్రహీంపల్లిలో లబ్ధిదారులకు కార్డుల పంపిణీ



**చేవెళ్ల సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి తెలిపారు. చేవెళ్ల మున్సిపాలిటీ 11వ వార్డు ఇబ్రహీంపల్లిలోని వార్డు కార్యాలయం వద్ద లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, బండారి శైలజ ఆగిరెడ్డి లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్డుల పంపిణీతో అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ రేషన్ తదితర సంక్షేమ ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రేడియల్ రింగ్ రోడ్ బాధితులతో మాట్లాడుతున్న ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**షాబాద్ సెప్టెంబర్ 15 ( ప్రజాజ్యోతి )** షాబాద్ మండలం పరిధిలోని సంకేపల్లి గూడలో రేడియల్ రింగ్ రోడ్డు బాధిత రైతులు, గ్రామస్తులతో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడారు. రేడియల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో భూములు, ఇళ్లు కోల్పోతున్న బాధితుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమకు ఎదురవుతున్న ఇబ్బందులను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. రైతులు, గ్రామస్తుల అభ్యర్థనలను పరిశీలించి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రేడియల్ రింగ్ రోడ్డు బాధితులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# ఎలికట్టలో 'వంద కోట్ల' భూ బాగోతం!

నిషేధిత జాబితాలో ఉన్నా దర్జాగా లేఅవుట్లు.. ప్లాట్ల విక్రయాలు

అసెంబ్లీ సాక్షిగా గుట్టు విప్పిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

గత ప్రభుత్వ హయాంలో హెచ్ఎండీఏ అనుమతులపై విస్మయం

బినామీల పేర్లతో 25 ఎకరాలు మింగేసిన రియల్ మాఫియా

అసలు మేము ఆ భూమిని 'భూదాన్' చేయలేదంటున్న అసలు వారసులు

షాద్‌నగర్ నియోజకవర్గంలో సంచలనంగా మారిన భూ కుంభకోణం





భూబకాసురుల కన్ను పడితే.. అది ప్రభుత్వ భూమైనా, పేదల భూమైనా, చివరకు రికార్డుల్లో 'నిషేధిత' జాబితాలో ఉన్న భూమైనా కర్పూరంలా కరిగిపోవాల్సిందే. అధికారులను గుప్పిట్లో పెట్టుకుని, రాజకీయ పలుకుబడిని వాడుకుని కోట్ల రూపాయల భూములను అప్పనంగా మింగేసిన ఓ భారీ భూ కుంభకోణం తాజాగా రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా బట్టబయలైంది. షాద్‌నగర్ నియోజకవర్గం, ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామంలో సుమారు రూ. 100 కోట్ల విలువైన 25 ఎకరాల భూమిని రియల్ మాఫియా ఎలా కాజేసిందో సాక్షాత్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభలో వెల్లడించడం సర్వత్రా సంచలనంగా మారింది. నిషేధిత జాబితాలో ఉన్న భూమికి గత ప్రభుత్వం హెచ్ఎండీఏ అనుమతులు ఎలా ఇచ్చిందంటూ ప్రభుత్వం లేవనెత్తిన ప్రశ్నతో.. ఈ భూ పందేరం వెనుక ఉన్న 'పెద్దల' బాగోతం మరోసారి చర్చకు దారితీసింది.

**అసలేం జరిగింది?**

ఎలికట్ట గ్రామంలోని సర్వే నంబర్లు 191, 193 లలో రామచంద్రయ్య గౌడ్ అనే వ్యక్తికి 25 ఎకరాల 15 గుంటల పట్టా భూమి ఉంది. అయితే, ఆచార్య వినోబా భావే పిలుపు మేరకు 1972లో ఆయన ఈ భూమిని భూదాన్ యజ్ఞ బోర్డుకు దానం చేశారని, బోర్డు ఆ భూమిని నిరుపేద రైతులకు అసైన్ చేసిందని రికార్డులు చెబుతున్నాయి. పేదలు సాగు చేసుకుంటున్న ఈ భూమిపై ఓ బడా రియల్టర్ కన్ను పడింది. పేదలకు డబ్బు ఆశచూపి.. అధికారులను మచ్చిక చేసుకుని 2005లో (డాక్యుమెంట్ నెం. 8372/2005) ఏజీపీఏ (గూ-ఫూ) సృష్టించారు. అనంతరం ఆ భూమిని హైదరాబాద్‌కు చెందిన ఓ ఫైవ్‌స్టార్ హోటల్ యజమానికి విక్రయించి కోట్లు గడించారు. ప్రస్తుతం ఆ భూమి చుట్టూ కంచెలు వేసి, బౌన్సర్లను పెట్టి రియల్ మాఫియా తమ గుప్పిట్లో ఉంచుకుంది.

**రికార్డుల పోరాటంలో గెలిచినా.. 'ధరణి' మాయాజాలం!**

**రంగారెడ్డి జిల్లా ప్రత్యేక ప్రతినిధి : సెప్టెంబర్ 15 ( ప్రజాజ్యోతి )**

తమ తండ్రి భూమి అన్యాక్రాంతమైందని ఆలస్యంగా గ్రహించిన రామచంద్రయ్య గౌడ్ కుమారులు నర్సింలు గౌడ్, యాదగిరి గౌడ్ 2014లో జాయింట్ కలెక్టర్ కోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం.. రియల్టర్లు సృష్టించిన సేల్ డీడ్లు, రికార్డుల మార్పు చట్టవిరుద్ధమని 2017లో జేసీ సంచలన తీర్పునిచ్చారు. వెంటనే ఆ రికార్డులను సరిదిద్దాలని ఆదేశించడంతో, అప్పటి తహశీల్దార్ రామారావు.. వారసులైన నర్సింలు, యాదగిరి గౌడ్‌లకు పట్టాదార్ పాసుపుస్తకాలు జారీ చేశారు. కానీ, అసలు మాయాజాలం 'ధరణి' పోర్టల్ వచ్చాక మొదలైంది. ధరణిలో వీరిద్దరిని పట్టాదారులుగా చూపుతూనే.. ఆ భూమిని 'నిషేధిత జాబితా (22ఏ)' లో పెట్టారు.

**నిషేధిత భూమిలో దర్జాగా వెంచర్లు**

ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఆ భూమి నిషేధిత జాబితాలో ఉంది. అంటే దానిపై ఎలాంటి క్రయవిక్రయాలు, అభివృద్ధి పనులు జరగకూడదు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ఒక మాజీ ప్రజాప్రతినిధికి అత్యంత సన్నిహితుడనని చెప్పుకునే ఓ రియల్ వ్యాపారి ఇక్కడ చక్రం తిప్పినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ పెద్దల అండతో, నిషేధిత భూమికి ఏకంగా భూమార్పిడి చేయించడమే కాకుండా, హెచ్ఎండీఏ నుంచి లేఅవుట్ అనుమతులు కూడా సాధించారు. రంగురంగుల బ్రోచర్లు, భారీ బోర్డులు పెట్టి అమాయక ప్రజలకు ప్లాట్లు అంటగడుతున్నారు. ఈ వ్యవహారంపైనే అసెంబ్లీలో మంత్రి పొంగులేటి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.


**అసలు కథలో భారీ ట్విస్ట్.. ఆ దానమే జరగలేదు!**

ఈ మొత్తం కుంభకోణంలో ఇప్పుడు మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. రామచంద్రయ్య గౌడ్ వారసులు చెబుతున్న వాదన ప్రకారం.. "మా తండ్రి అసలు ఆ భూమిని భూదాన్ బోర్డుకు దానమే చేయలేదు. ఇదంతా రియల్ మాఫియా ఆడిన నాటకం. భూమిని కాజేయడం కోసమే అప్పటి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై, మా తండ్రి భూదానం చేసినట్లు నకిలీ పత్రాలు సృష్టించారు. ఆ తర్వాత వారే పేదలకు అసైన్ చేసినట్లు నాటకమాడి, తిరిగి వారి నుంచే జీపీఏ రాయించుకున్నారు" అని ఆరోపిస్తున్నారు.

అసెంబ్లీ వేదికగా ఈ వంద కోట్ల భూకుంభకోణం ప్రస్తావనకు రావడంతో రియల్ మాఫియాలో వణుకు మొదలైంది. ఈ వ్యవహారంపై ప్రభుత్వం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరి ఈ భూ బకాసురుల వెనుక ఉన్న ఆ 'పెద్దలు' ఎవరో, నకిలీ పత్రాల సృష్టికర్తలపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోనుందో వేచి చూడాలి.

# డబ్ల్యూవీ అవార్డ్స్‌లో కెనీషా స్టైల్స్ కు అరుదైన గుర్తింపు

బెస్ట్ వెడ్డింగ్ వార్డ్‌రోబ్ స్టైలిస్ట్ 2026 అవార్డు



Kenisha, Founder & Chief Stylist, Kenisha Styles; the winner of the coveted 'Best Wedding Wardrobe Stylist 2026' award, presented at the prestigious WV Awards, today at her studio at Banjara Hills, Hyderabad.



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** ఆసియాలో అతిపెద్ద వెడ్డింగ్ సమ్మిట్ 'డబ్ల్యూవీ కనెక్ట్ సీజన్ 4'లో బంజారా హిల్స్ కు చెందిన ప్రముఖ యూనిసెక్స్ పర్సనల్ స్టైలింగ్ స్టూడియో కెనీషా స్టైల్స్' కు బెస్ట్ వెడ్డింగ్ వార్డ్‌రోబ్ స్టైలిస్ట్ 2026' అవార్డు దక్కింది. నగరంలోని ఆర్త్ రిసార్ట్‌లో జరిగిన వేడుకలో ఈ పురస్కారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కెనీషా స్టైల్స్ వ్యవస్థాపకురాలు, చీఫ్ స్టైలిస్ట్ కెనీషా మాట్లాడుతూ వివాహం అనేది ఎంత వ్యక్తిగతమైన వేడుకో పూర్తిగా అర్థం చేసుకున్న ఒక పరిశ్రమ నుంచి ఈ గుర్తింపు రావడం ఎంతో సంతోషాన్నిస్తుందన్నారు. మా వద్దకు వచ్చే ప్రతి జంటకు ఒక ప్రత్యేక కథ ఉంటుందన్నారు. ఆ ప్రత్యేక కథను ఆత్మవిశ్వాసం,కంఫర్ట్, దుస్తుల ద్వారా ప్రతిబింబించేలా చేయడమే మా పని అన్నారు.ఈ అవార్డు మా ఆలోచనా విధానానికి, తమ జీవితంలో అతిపెద్ద వేడుక కోసం మమ్మల్ని నమ్మిన ప్రతి ఒక్క క్లయింట్‌కు దక్కిన గౌరవం అన్నారు. వెడ్డింగ్ స్టైలింగ్ ఈ స్టూడియో ప్రత్యేకతల్లో కీలకమైనదే అయినా, కెనీషా స్టైల్స్ పర్సనల్ స్టైలింగ్,వార్డ్‌రోబ్ ఆర్గనైజేషన్, వర్చువల్ స్టైలింగ్,కలర్ అనాలిసిస్,కార్పొరేట్ స్టైలింగ్ వర్క్‌షాప్‌ల వంటి సమగ్ర పర్సనల్ స్టైలింగ్ సేవలను కూడా అందిస్తుందన్నారు. ప్రతి సేవ కూడా క్లయింట్‌కు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ.. ఫ్యాషన్తో ముడిపడి ఉంటుందన్నారు.వ్యక్తులు తమ అవసరాలకు తగినట్లుగా,బహుముఖంగా ఉపయోగపడేలా వార్డ్‌రోబ్‌ను రూపొందించుకునేలా ఇది ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ తాజా గుర్తింపు కెనీషా స్టైల్స్ విస్తృత లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. నిపుణులైన పర్సనల్ స్టైలింగ్ సేవలను కేవలం ప్రముఖులు, పబ్లిక్ ఫిగర్స్‌కే కాకుండా ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడం,హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలలోనూ వెడ్డింగ్ వార్డ్‌రోబ్ స్టైలింగ్‌కు మరింత వ్యక్తిగతమైన, ఆలోచనాత్మకమైన, ఆధునిక విధానాన్ని తీసుకు రావడమే మా లక్ష్యమన్నారు.గ్లోబల్ వెడ్డింగ్, సినీ పరిశ్రమలకు చెందిన 800 మందికి పైగా ప్రముఖులు, ప్రతినిధుల సమక్షంలో అత్యంత ఘనంగా ఈ అవార్డుల వేడుకను నిర్వహించారు.నిపుణులతో కూడిన స్వతంత్ర జ్యూరీ ద్వారా డబ్ల్యూవీ అవార్డుల ఎంపిక జరిగింది.భారతీయ వివాహ రంగంలో ప్రతిభ, నైపుణ్యాలకు ఇచ్చే గుర్తింపుల్లో ఈ అవార్డు ఒకటి.ఈ విజయంతో కెనీషా స్టైల్స్ దేశంలోనే ప్రముఖ బ్రైడల్,వెడ్డింగ్ వార్డ్‌రోబ్ స్టైలింగ్ సంస్థల సరసన నిలిచింది.తన ప్రస్థానంలో ఒక మైలురాయిని అధిగమించింది. ఫ్యాషన్,ఇమేజ్ కన్సల్టింగ్ రంగాలలో పదిహేను ఏళ్లకు పైగా అనుభవం ఉన్న స్టైలిస్ట్, ఇమేజ్ కన్సల్టెంట్ 'కెనీషా స్థాపించిన కెనీషా స్టైల్స్, వెడ్డింగ్ స్టైలింగ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంది.ట్రూసో షాపింగ్ ఎంపిక నుంచి వివిధ వివాహ వేడుకలకు సరిపడే దుస్తుల సమన్వయం వరకు, కుటుంబ సభ్యులందరికీ ఆకట్టుకునే లుక్స్‌ను రూపొందించే వరకు ఈ స్టూడియో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది.కేవలం తాత్కాలిక ట్రెండ్స్‌ను అనుసరించడం మాత్రమే కాకుండా,ప్రతి వస్త్రధారణ క్లయింట్ వ్యక్తిత్వం, జీవనశైలి,వారి ప్రత్యేకతను ప్రతిబింబించేలా చూడటమే ఈ స్టూడియో ముఖ్య ఉద్దేశం. హైదరాబాద్‌లోనే మొట్టమొదటి యూనిసెక్స్ పర్సనల్ స్టైలింగ్ స్టూడియో కెనీషా స్టైల్స్, పెళ్లికూతురు, పెళ్లికొడుకులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా సేవలందిస్తోంది. కేవలం దుస్తులకే పరిమితం కాకుండా ఆత్మవిశ్వాసం,సౌకర్యం, వ్యక్తిగత శైలి, వ్యక్తిత్వ వ్యక్తీకరణను పెంపొందించే సంపూర్ణ స్టైలింగ్ అనుభవాన్ని ఇది అందిస్తుంది.

# దైవసన్నిధిలో ప్రచార ఆర్భాటం వద్దు

వినాయక నవరాత్రుల్లో మారాలి సత్కారాల తీరు

శాలువాల సంస్కృతికి స్వస్తి పలకాలి.. భక్తి, వినయానికే ప్రాధాన్యం





**చేవెళ్ల ప్రజా జ్యోతి** వినాయక నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించాల్సిన చోట కొన్ని ప్రాంతాల్లో వ్యక్తిగత, రాజకీయ ప్రచారానికి వేదికగా మార్చడం సరికాదని విశ్వహిందూ పరిషత్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి, రిపోర్టర్ మద్దెల సురేందర్ పేర్కొన్నారు. వినాయక మండపాలకు రాజకీయ నాయకులు చందాలు ఇవ్వడం, అనంతరం నిర్వాహకులు వారిని శాలువాలతో సత్కరించడం, దేవుడి విగ్రహం ముందు నిలబడి ఫోటోలు దిగడం, వాటిని పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసుకోవడం ఇటీవల పరిపాటిగా మారిందన్నారు. దాతలు, సేవకులను గౌరవించడం తప్పు కాదని, అయితే ఆ గౌరవం దైవసన్నిధి పవిత్రతకు భంగం కలిగించకూడదన్నారు. సేవాభావంతో ఇచ్చే చందాలకు ప్రతిగా ప్రచారం ఆశించడం సరికాదని పేర్కొన్నారు. దేవుడి ముందు మనిషి తన గొప్పతనాన్ని చాటుకోవడం కంటే వినయంగా తలవంచడమే నిజమైన భక్తికి నిదర్శనమన్నారు.

లడ్డూ ప్రసాదానికీ ప్రచారం వద్దు వినాయకుడి లడ్డూ ప్రసాదాన్ని వేలంలో దక్కించుకున్న వారిని శాలువాలతో సత్కరించడం, ఆర్భాటంగా ఫోటోలు దిగడం కూడా కొన్ని చోట్ల కనిపిస్తోందన్నారు. ప్రసాదం భక్తికి సంబంధించినదని, దానిని వ్యక్తిగత ప్రతిష్ఠగా మార్చాల్సిన అవసరం లేదన్నారు. లడ్డూను దైవప్రసాదంగా భావించి భక్తితో స్వీకరించే సంప్రదాయాన్ని కొనసాగించాలన్నారు.

**మండపాలు రాజకీయ వేదికలు కాకూడదు**

వినాయక మండపాలు రాజకీయ ప్రదర్శనలకు కాకుండా భక్తి, ఆధ్యాత్మికత, సేవాభావం, సంస్కృతికి ప్రతీకలుగా నిలవాలని సురేందర్ సూచించారు. నాయకులు, అర్చకులు, మండపాల నిర్వాహకులు దైవసన్నిధిలో వ్యక్తిగత ప్రచారానికి దూరంగా ఉండాలని కోరారు. అర్చకుల గౌరవం శాలువాలు, ఫొటోలతో కాదని, వారి ఆధ్యాత్మిక సేవతోనే గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ వినాయక నవరాత్రుల నుంచే శాలువా సత్కారాలు, ఆర్భాటపు ఫోటోలకు స్వస్తి పలికి దైవసన్నిధి పవిత్రతను కాపాడే దిశగా మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. దేవుడి ముందు మనిషి గొప్పగా కనిపించడం కాదు.. భక్తి గొప్పగా కనిపించాలన్నారు.

**-- మద్దెల సురేందర్**

విశ్వహిందూ పరిషత్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి, రిపోర్టర్, చేవెళ్ల

# విగ్నేశ్వరుని నామస్మరణతో విజయం సిద్ధిస్తుంది

విశ్వశాంతి యూత్ క్లబ్ ప్రెసిడెంట్ మేకల నరసింహ యాదవ్,వైస్ ప్రెసిడెంట్ ఎస్ సుధాకర్

హాజరైన మాజీ ఎంపీపీ జండగూడెం వేణుగోపాల్ గౌడ్,మాజీ సర్పంచ్ జాండగూడెం సుదర్శన్ గౌడ్





**కొత్తూరు సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** విగ్నేశ్వరుని నామస్మరణతో విజయం సిద్ధిస్తుందని విశ్వశాంతి యూత్ క్లబ్ ప్రెసిడెంట్ మేకల నరసింహ యాదవ్,వైస్ ప్రెసిడెంట్ ఎస్ సుధాకర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద విశ్వశాంతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మాజీ ఎంపీపీ జండగూడెం వేణుగోపాల్ గౌడ్,మాజీ సర్పంచ్ జాండగూడెం సుదర్శన్ గౌడ్,గోవింద్ రెడ్డి, నాగరాజు చారి,రవి నాయక్, వడ్ల విష్ణు,ప్రభాకర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలంతా భక్తి శ్రద్ధలతో,ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విశ్వశాంతి యూత్ సభ్యులు నాగరాజు శర్మ,మేకల రవీందర్ యాదవ్,బండి శ్రావణ్ యాదవ్,మేకల రాజు యాదవ్, మేకల గణేష్ యాదవ్, జండగూడెం యాదయ్య గౌడ్,మేకల కుమార్,టెంట్ కుమార్,మొర్ర కార్తీక్ రెడ్డి,మాసుల సురేందర్,లక్ష్మారెడ్డి,బతుక కుమార్ యాదవ్,గిరి యాదవ్,డీసీఎం బాలు, సాకలి రాజు,సుమన్,వడ్ల దర్శన్,పిట్టల బాలరాజ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మొర్ర క్రాంతి రెడ్డి ఇంట్లో కొలువుదీరిన గణనాథుడు

కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు

హాజరైన ఇందురి శ్రీనివాస్,రవీందర్ యాదవ్,తుప్పర రవి



**కొత్తూరు సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మొర్ర క్రాంతి రెడ్డి కొలువుదీరిన గణనాథుడికి కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ప్రజల జీవితాల్లో ఆనందం,శాంతి, అభివృద్ధి వెల్లివిరియాలని గణనాథుడిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్రోళ్ల లక్ష్మయ్య, ప్రభాకర్ రెడ్డి,జనార్దన్ రెడ్డి, గోవిందు నాయక్,బండి కృష్ణ,వడ్ల బాలరాజ్,రాజు యాదవ్,సాగర్,శేఖర్,యాది, నవీన్,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి ప్రైమరీ స్కూల్లో స్కూల్ డ్రెస్ పంపిణీ

విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం 11 వ వర్డ్ కౌన్సిలర్ మధ్య పాగు మహేష్



**మొయినాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ డ్రెస్‌లను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ సార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు వారి విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ మధ్యపాగు మహేష్ పాల్గొని విద్యార్థులకు స్కూల్ డ్రెస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం 9వ వార్డు కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్ విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, పాఠశాలలోని సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ కమిటీ చైర్మన్ కావలి సాధ్య, మహేష్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్నేశ్వరుని అనుగ్రహంతో విఘ్నాలు తొలగాలి

మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్

ఆదర్శ యూత్ మండపంలో ప్రత్యేక పూజలు చేసిన దేవేందర్ యాదవ్,మాదారం నరసింహ గౌడ్



**కొత్తూరు సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** విగ్నేశ్వరుని అనుగ్రహంతో విఘ్నాలు తొలగి ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆకాంక్షించారు. కొత్తూరు మున్సిపాలిటీలోని పెంజర్ల రోడ్డు నారాయణగూడ కాలనీలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సురేష్,పరంధాములు గౌడ్,మేకల రాఘవేందర్ యాదవ్,ఆదర్శ యూత్ సభ్యులు వీరమోని నరసింహ కార్తీక్,హర్ష,హరికృష్ణ,శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్‌లో రౌడీషీటర్ దారుణహత్య..

**అంతా చూస్తుండగానే స్నేహితుడి గ్యాంగ్ అరాచకం**

**వెంటాడి వేటకొడవళ్ళు, రాడ్లతో దాడి**

**హైదరాబాద్ సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి ) :** హైదరాబాద్ నగరంలో దారుణమైన ఘటన జరిగింది. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడ ప్రాంతంలో సోమవారం రాత్రి జరిగిన రౌడీషీటర్ దారుణ హత్య నగరవాసులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది.అందరూ చూస్తుండగానే ఓ ముఠా వెంటాడి వేటకొడవళ్ళు, రాడ్లతో దాడి చేసి ఓ వ్యక్తిని చంపిన ఘటన కలకలం రేపింది. ఈ దారుణానికి సంబంధించిన దృశ్యాలు సీసీటీవీల్లో, ప్రత్యక్ష సాక్షుల ఫోన్లలో రికార్డై సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో నగరంలో భయానక వాతావరణం నెలకొంది. పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా ఇల్లెందు పట్టణానికి చెందిన మహమ్మద్ నహీమ్, ఉమామహేశ్వర్ అలియాస్ జేకే మహేష్ ఇద్దరూ చిన్ననాటి మిత్రులు. అయితే కాలక్రమేణా వీరిద్దరూ నేర ప్రవృత్తికి అలవాటుపడి రౌడీషీటర్లుగా మారారు. వీరిద్దరిపై ఇప్పటికే పలు హత్య, హత్యాయత్నం కేసులు నమోదు కాగా, ఇల్లెందు పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్లు కూడా ఉన్నాయి.ఇటీవల నహీమ్ బండ్లగూడలోని సహభావన అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్నాడు. రియల్ ఎస్టేట్, సెటిల్మెంట్ల ద్వారా





వచ్చిన భారీ మొత్తంలో డబ్బుల పంపిణీ విషయంలో గత మూడు నెలలుగా నహీమ్, మహేష్‌ల మధ్య తీవ్ర విభేదాలు నడుస్తున్నాయి. ఈ ఆర్థిక తగాదాలు ముదిరి చివరికి ఒకరినొకరు మట్టుబెట్టుకునే స్థాయికి చేరాయి.
నహీమ్‌ను హతమార్చేందుకు పథకం పన్నిన మహేష్ గ్యాంగ్ అతని కదలికలపై నిఘా ఉంచింది. సోమవారం రాత్రి దాదాపు 9 గంటల సమయంలో నాగోల్ బండ్లగూడ ఆనంద్ నగర్ చౌరస్తా సమీపంలోని ఒక మద్యం పర్మిట్ రూమ్‌కు నహీమ్ రాగా ముందస్తు సమాచారంతో వచ్చిన మహేష్ తన అనుచరులతో కలిసి ఒక్కసారిగా విరుచుకుపడ్డాడు. నహీమ్ తప్పించుకునేందుకు ప్రయత్నించినప్పటికీ, వెంటాడి మరీ రాడ్లు, పదునైన ఆయుధాలతో దాడి చేసి దారుణంగా హత్య చేశారు.సమాచారం అందుకున్న వెంటనే నాగోల్ పోలీసులు ఉన్నతాధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించి ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మల్కాజ్‌గిరి సీసీఎస్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ప్రధాన నిందితుడు ఉమామహేశ్వర్‌తో పాటు మరొక ఐదుగురు అనుచరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన పదునైన ఆయుధాలు, ప్రయాణించిన వాహనాన్ని సీజ్ చేశారు. పాత కక్షలు, ముఠా తగాదాలే ఈ హత్యకు ప్రధాన కారణమని తెలిసింది. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పోలీసులు హెచ్చరించారు.

# హ్యాష్ ఆయిల్ విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**130 గ్రాముల హ్యాష్ ఆయిల్, వోక్స్‌వ్యాగన్ కారు స్వాధీనం**

హైదరాబాద్, సెప్టెంబర్ 15,( ప్రజా జ్యోతి ) : హ్యాష్ ఆయిల్ విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు 130 గ్రాముల హ్యాష్ ఆయిల్‌తో పాటు వోక్స్‌వ్యాగన్ కారును స్వాధీనం చేసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం సుమారు 2:30 గంటల సమయంలో, ముగ్గురు వ్యక్తులు హ్యాష్ ఆయిల్ విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం పోలీసులకు అందింది. దీంతో ఎస్ఐ రాశేకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకుని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో బొమ్మకంటి ఆనంద్ గౌడ్, నివాసం పెద్ద అంబర్‌పేట్, స్వస్థలం నిజామాబాద్ జిల్లా అని వెల్లడైంది. ఇతను వైజాగ్‌కు చెందిన రామన్న అనే వ్యక్తి వద్ద నుంచి ఒక గ్రాము హ్యాష్ ఆయిల్‌ను రూ.250 చొప్పున కొనుగోలు చేసి, అవసరమున్న కస్టమర్లకు ఒక గ్రామును




రూ.1,000 చొప్పున విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అదేవిధంగా టీ. విశాల్, నివాసం హఫీజ్‌పేట్, స్వస్థలం నిజామాబాద్ జిల్లా అని గుర్తించారు. ఇతను ఆనంద్ గౌడ్ వద్ద నుంచి ఒక గ్రాము హ్యాష్ ఆయిల్‌ను రూ.1,000 చొప్పున కొనుగోలు చేసి, ఇతర కస్టమర్లకు రూ.1,500 చొప్పున విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.
ఆనంద్ గౌడ్, టీ. విశాల్ ఇద్దరూ కలిసి హ్యాష్ ఆయిల్‌ను ఇతర కస్టమర్లకు అధిక ధరలకు విక్రయిస్తూ లాభాలు పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. వీరిద్దరూ కలిసి సుమారు 6 నుంచి 8 మంది కస్టమర్లకు హ్యాష్ ఆయిల్ విక్రయించినట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేసులో నిందితులైన ఆనంద్ గౌడ్, టీ. విశాల్ వద్ద నుంచి సుమారు 130 గ్రాముల హ్యాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, వారు ఉపయోగిస్తున్న వోక్స్‌వ్యాగన్ కారును కూడా స్వాధీనం చేసుకున్నారు.
అనంతరం నిందితులు ఆనంద్ గౌడ్, టీ. విశాల్‌ను కోర్టులో హాజరుపరిచారు. కాగా, హ్యాష్ ఆయిల్‌ను సరఫరా చేసినట్లు గుర్తించిన వైజాగ్‌కు చెందిన రామన్న ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అతని ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. కేసుకు సంబంధించిన ఇతర వ్యక్తులు, హ్యాష్ ఆయిల్ సరఫరా మార్గాలపై పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## మాజీ ఎంపీపీ మెరుపుల సరస్వతి తృతీయ వర్ధంతి కార్యక్రమంలో

# పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట** చేతినిండా పని, వ్యాపారం ద్వారా సంపాదించిన డబ్బు ఉన్నప్పటికీ కేవలం ప్రజాసేవ చేయాలనే గొప్ప స్ఫూర్తితోనే సరస్వతమ్మ గారు రాజకీయాల్లోకి వచ్చారు.తమ సొంత కష్టార్జితాన్ని సైతం గ్రామం కోసం, ప్రజల కోసం వెచ్చించిన ఆదర్శవంతమైన కుటుంబం వారిది.ఆమె ఎంతో ప్రేమగల మనిషి. చాలా ఓపిక, సున్నితమైన మనస్తత్వం కలిగిన వ్యక్తి, ఎవరినీ పల్లెత్తు మాట అనేవారు కాదు.ఎంతటి హోదాలో ఉన్నా మనసులో ఉన్నది ఉన్నట్టుగా, గ్రామ సమస్యల మీద అధికారులను, నాయకులను నిక్కచ్చిగా అడిగే స్వభావం ఆమెది.మన నియోజకవర్గంలోనే ప్రభుత్వ నిధులతో నిర్మించిన మొట్టమొదటి ఫంక్షన్ హాల్ సరస్వతమ్మ గారి పట్టుదల, కృషితోనే మంజూరైంది.గ్రామంలో అన్ని కులాలకు కమ్యూనిటీ హాళ్లు, బూరుపల్లి డబుల్ రోడ్డు, బండ చిలపల్లి రోడ్డు, మురుగు కాల్వల నిర్మాణం కోసం నిరంతరం శ్రమించారు.పెద్దగా చదువుకోకపోయినా, 22-24 మంది ఎంపీటీసీలు ఉన్న పెద్ద మండలాన్ని రెండు పర్యాయాలు ఎంపీపీగా అత్యంత సమయస్ఫూర్తితో నడిపించారు.కేసీఆర్ తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టాక, సిద్దిపేటలో గెలిచిన మొట్టమొదటి టీఆర్ఎస్ ఎంపీపీ సరస్వతమ్మ.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ధర్నాలు, పోరాటాల్లో కేసీఆర్ గారి వెన్నంటి




నడిచారు. అందుకే కేసీఆర్ కూడా ఆమె అంటే ఎంతో ప్రేమ, గౌరవం ఉండేవి.మహారాష్ట్రలో వ్యాపారపరంగా అత్యంత ముఖ్యమైన పనులున్నా వదులుకుని, భార్యపై మరియు ఊరిపై ఉన్న ప్రేమతో నారాయణ గౌడ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.మూడవ వర్ధంతి సందర్భంగా ఊర్లోని అన్ని కులాల వారి సౌకర్యార్థం సొంత ఖర్చులతో వైకుంఠ రథాన్ని విరాళంగా ఇవ్వడం, పేదలకు చీరలు పంచడం గొప్ప విషయం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.

# అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డిపై గచ్చిబౌలి పీఎస్‌లో ఫిర్యాదు..

## నానక్ రాంగూడలో భూ వివాదం..

నానక్‌రామ్‌గూడలోని మంత్రీ కాస్మోస్ భవన ప్రాంగణంలోకి కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి, సెక్యూరిటీ సిబ్బందిని బెదిరించి టిన్‌షీట్లు ఏర్పాటు చేశారంటూ మంత్రీ కాస్మోస్ ఓనర్స్ అసోసియేషన్ తరఫున గచ్చిబౌలి పోలీసులకు పెద్దిరాజు ఫిర్యాదు చేశారు. .కే. చంద్రశేఖర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, గడ్డం రవి తదితరుల పేర్లను పిర్యాదు లో పేర్కొన్నారు. నానక్‌రామ్‌గూడలోని సర్వే నంబర్ 130 లో ఉన్న మంత్రీ కాస్మోస్ భవనం ప్రత్యేక ఆర్థిక మండలి (ఎసఇజెడ్)గా గుర్తింపు పొందిందని, ఈ భవనంలో వివిధ బహుళజాతి సాఫ్ట్‌వేర్ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని ఫిర్యాదుదారుడు తెలిపారు.సెక్యూరిటీ సిబ్బందిని బెదిరించారని ఆరోపణ
ఉదయం సుమారు 8.40 గంటల సమయంలో మురళీధర్ రెడ్డి, గడ్డం రవి నేతృత్వంలోని కొందరు వ్యక్తులు సౌత్‌వెస్ట్ కార్నర్ గేట్ నుంచి ప్రాంగణంలోకి ప్రవేశించారని తెలిపారు. గేట్‌కు ఉన్న తాళం పగులగొట్టి, అక్కడి కొన్ని నిర్మాణాలను ధ్వంసం చేసి టిన్‌షీట్లు ఏర్పాటు చేశారని ఆరోపించారు. వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన సెక్యూరిటీ సిబ్బందిని



తోసివేసి, తమ కార్యకలాపాలకు అడ్డొస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మొత్తం ఘటన భవనంలోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డయిందని తెలిపారు.ఫైర్ ఎమర్జెన్సీ మార్గానికి ఆటంకం ఏర్పడే ప్రమాదంభవనం దక్షిణ భాగంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, జనరేటర్, వ్యర్థాల నిర్వహణ షెడ్ ఉన్నాయని ఫిర్యాదులో తెలిపారు. సౌత్‌వెస్ట్ కార్నర్ ప్రాంతం నీటి ట్యాంకర్లు, చెత్త సేకరణ వాహనాలతో పాటు అత్యవసర సమయంలో ఫైర్ ఇంజిన్ రాకపోకలకు కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ మార్గాన్ని ఆక్రమిస్తే భవనంలోని ఐటీ సంస్థల కార్యకలాపాలకు, అత్యవసర సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనకు సంబంధించిన సీసీటీవీ వీడియోలు, ఫొటోలను పెన్‌డ్రైవ్‌లో పోలీసులకు అందజేసినట్లు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవనానికి భద్రత కల్పించడంతో పాటు ఐటీ సంస్థల కార్యకలాపాలు సజావుగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రీ కాస్మోస్ ఓనర్స్ అసోసియేషన్ పోలీసులను కోరింది. ఈ మేరకు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు పాటు డీజీపీ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, మాదాపూర్ డీసీపీ, గచ్చిబౌలి ఏసీపీకి కూడా ఫిర్యాదు ప్రతులను పంపినట్లు పేర్కొన్నారు.

# జీవన్ గూడలో వడ్డే గణేష్ అన్నదానం వితరణ

**రెండో రోజు పూజల అనంతరం అన్నదానం కార్యక్రమం**

**అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది**



**మొయినాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి అనుబంధ గ్రామమైన జీవన్ గూడలో వడ్డే గణేష్ మండపం వద్ద రెండో రోజు పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులు, స్థానికుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. గణపతి బప్పా మోరియా నామస్మరణలతో జీవన్ గూడ పరిసర ప్రాంతం భక్తి వాతావరణంతో సందడిగా మారింది. ఈ సందర్భంగా వడ్డే గణేష్ మాట్లాడుతూ... భక్తిశ్రద్ధలతో గణపతిని పూజించడంతో పాటు సమాజ సేవలో భాగంగా అన్నదానం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం ఎంతో పుణ్యకార్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన మేరకు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని గణేష్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి రాము, కుమ్మరి శ్రీనివాస్, కుమ్మరి దర్శన్, వడ్డే శ్రీనివాస్, వడ్డే సురేష్, కుమ్మరి వెంకటేష్, నరేష్, ఆంజనేయులు, దేవేందర్, కొత్వాల్ గూడెం రాము తదితరులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు,

# పేదరికాన్ని జయించి ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని

**-హర్షం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు, బంధువులు**



**తాండూర్ సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి :-** తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామానికి చెందిన ఓ పేద విద్యార్థిని ఈడీగి విజయాంకిత జాతీయ స్థాయిలో జరిగిన నీట్ (నీట్ యుజి)లో తన ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీటు సాధించింది. వైద్య విద్యలో ప్రవేశం కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో 443 మార్కులు సాధించి హౌర అనిపించింది. రాష్ట్ర స్థాయిలో జరిగిన కౌన్సిలింగ్ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సొంతం చేసుకుంది.దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయాంకిత బీసీ-బీ కేటగిరీలో ఈ సీటును పొందినట్లు బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు రాఘవేందర్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. ఇలాగే విజయంకిత మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆకర్షించారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



**యాలాల్ సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి** ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... యాలాల మండలం నాగసముందర్ గ్రామానికి చెందిన బొక్కెన ఆశప్ప(45), తండ్రి: అంతప్ప కుటుంబ ఆర్థిక పరిస్థితుల వలన తీవ్రమనిస్థాపానికి గురై ఉదయం 5:30 సమయంలో మృతిని భార్య కాశమ్మ బహిర్భూమికి వెళ్లడం గమనించి ఇంట్లో కేబుల్ వైర్ తో ఉరివేసుకొని మరణించడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ హెచ్ ఓ విఠల్ రెడ్డి తెలిపారు.

## తీవ్రరూపం అవుతున్న 22ఏ

**హైదరాబాద్ :** తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్య తీవ్ర రూపం దాల్చిందని, దీనివల్ల లక్షలాది మంది సామాన్య ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో 22ఏ భూములపై స్పష్టమైన చారిత్రాత్మక నిర్ణయం వస్తుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ఈ అంశంపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కనీస సన్నాహాలు లేకుండా సభకు వచ్చి అరకొర సమాచారంతో సమాధానం దాటవేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో కోటి ఎకరాలకు పైగా భూములను అడ్డగోలుగా 22ఏ జాబితాలో చేర్చిన అధికారులపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి ప్రతిపాదిస్తున్నట్లు, ఇప్పటివరకు తొలగించామంటున్న 47,440 ఎకరాల వివరాలు ఏ గ్రామంలో ఎక్కడున్నాయో బహిర్గతం చేయాలని, మిగిలిన భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కూడిన ప్రత్యేక కమిటీని నియమించి ధరణి, భూభారతి లొసుగుల వల్ల నష్టపోయిన పేదలకు న్యాయం చేయాలని రఘునందన్ రావు కోరారు. ప్రజా సమస్యలపై నిలదీస్తే బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనంటూ రేవంత్ సర్కార్ బురదజల్లే రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మొదటి కేబినెట్ సమావేశంలోనే భూ సమస్యలకు పరిష్కారం చూపుతామని ఎంపీ స్పష్టం చేశారు.

## పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనతోనే ఏఐసీసీ చర్య

**హైదరాబాద్ :** కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని తేల్చిచెప్పారు.హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు.